విశాఖపట్టణం
బుధవారం 14 అక్టోబర్ 2026

For a pure tomorrow..

# జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 243 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## గజం రూ. 1.80 లక్షలు

తొలి విడతలోనే 366 కోట్లు ఆదాయం

గతంతో పోలిస్తే 17 శాతం అధికంగా ఆదాయం

స్టీల్ ప్లాంట్ భూముల తొలి విడత వేలానికి అనూహ్య స్పందన




2




## వాయుపుత్ర మార్గ్‌కు శ్రీకారం

8.91 కోట్ల వ్యయంతో నిర్మాణం

2.2 కిలోమీటర్ల మేర నిర్మాణం

వర్చువల్ గా ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

(అమరావతి - జయజయహే)

.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లావో ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించిన ..మిగతా 2లో

# కావేరికి గోదావరి జలాలు

నదుల అనుసంధానం చేద్దాం

తెలుగు గంగ ద్వారా చెన్నైకి నీటి సరఫరా

దక్షిణాది రాష్ట్రాల్లో తాగు, సాగు నీరు పుష్కలం

సీఎంలు చంద్రబాబు, విజయ్ చర్చలు

విజయవాడ ఉత్సవ్ కు హాజరైన తమిళనాడు సీఎం

కనకదుర్గమ్మను దర్శనం చేసుకున్న టీవీకే అధినేత





(అమరావతి - జయజయహే)

గోదావరి జలాలను కావేరీకి తరలించి దక్షిణాది రాష్ట్రాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీర్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్ కీలక చర్చలు జరిపారు. అమరావతిలోని నివాసంలో చంద్రబాబుతో విజయ్ భేటీ అయ్యారు. సుమారుగా గంటన్నరపాటు సాగిన ఈ సమావేశంలో గోదావరి -- కావేరీ నదుల అనుసంధానం, చెన్నై తాగునీటి అవసరాలకు తెలుగు గంగ ద్వారా నీటి సరఫరా వంటి కీలక అంశాలపై ఇరువురు చర్చించారు. గోదావరి నుంచి కృష్ణాకు, అక్కడి నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు, బొల్లాపల్లి నుంచి బనకచర్ల మీదుగా పెన్నాకు, కండలేరు ద్వారా కావేరీకి నీటిని తరలించే ప్రతిపాదనను ఏపీ ప్రభుత్వం ముందుకు తెస్తోంది. గోదావరి నుంచి వృథాగా సముద్రంలో కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో లక్షలాది మంది రైతులకు ప్రయోజనం కలుగుతుందని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల భాగస్వామ్యం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ భారీ ప్రాజెక్టును సాకారం చేయాలన్నది ఏపీ ప్రభుత్వ ఆలోచన. ఈ ప్రతిపాదనలపై చర్చించేందుకు తమిళనాడు సీఎం విజయ్ చొరవ తీసుకున్నారు. మరోవైపు, చెన్నై తాగునీటి అవసరాల కోసం తెలుగు గంగ ప్రాజెక్టు ద్వారా ఈ ఏడాది ఏపీ 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసింది. తెలుగు గంగ నుంచి మరింత నీటిని విడుదల చేయాలని తమిళనాడు ప్రభుత్వం ..మిగతా 2లో

# దీపావళి తర్వాతే ఎండీఆర్ చార్జీలు

## రిలీఫ్ ఇచ్చిచ ఎన్పీసీఐ..కేంద్రం గుడ్ న్యూస్

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

డిజిటల్ చెల్లింపులు సామాన్యులు, ముఖ్యంగా వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. యూపీఐ పేమెంట్స్ పై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రిలీఫ్ ఇచ్చింది. యూపీఐ మర్చంట్ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ అమలును దీపావళి వరకు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వాస్తవానికి ఈ రూల్ అక్టోబర్ 15న అమల్లోకి రావాల్సి ఉంది. వ్యాపారుల నుంచి వస్తున్న విజ్ఞప్తులు, పండుగ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎన్పీసీఐ తన అధికారిక సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ఈ విషయాన్ని ధృవీకరించింది. దీపావళి వరకు ఈ ఛార్జీల అమలు ఉండదని స్పష్టం చేయడంతో వ్యాపార వర్గాలకు భారీ ఊరట లభించింది. రూ.2,000 కంటే ఎక్కువ విలువైన వ్యాపార లావాదేవీలపై 0.4 శాతం మేర ఎండీఆర్ ..మిగతా 2లో






## అవే చర్చలు..!

2

కూటమి కొలిక్కి రాని సీట్ల సర్దుబాటు

టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కుదరని సయోధ్య

అగ్రనేతలతో వరుసగా మంతనాలు



## మేయర్ అభ్యర్థి ఎవరు..?

కూటమి, వైసీపీలో శ్రేణుల ఆసక్తి

ఎటూ తేల్చని అధిష్టానాలు

ప్రచారంలో పలువురు పేర్లు

వైసీపీ నుంచి వరుదు కల్యాణి, భీశెట్టి సత్యవతి

టీడీపీ నుంచి ఎంపీ భరత్ సతీమణి, ముక్కా శ్రావణి

రాజకీయవర్గాల్లో జోరుగా ప్రచారం

(విశాఖపట్నం - జయజయహే)

విశాఖ జీవీఎంసీ పీఠంపై ఇప్పుడు పొలిటికల్ హీట్ మామూలుగా లేదు. రిజర్వేషన్ పరంగా చూస్తే 'జనరల్ మహిళ' అని వచ్చింది. అంటే ఓసీ మహిళలైనా పోటీ చేయొచ్చు, ..మిగతా 2లో

## బెజవాడ మేయర్‌గా వంగవీటి రాధా?

లెక్కలేస్తున్న కూటమి

జనసేన నుంచి బరిలోకి దించే వ్యూహం

అన్‌రిజర్వుడు జనరల్ కేటగిరీ రిజర్వేషన్ ఖరారు



ప్రత్యేకప్రతినిధి - జయజయహే)

పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డు సభ్యుల స్థానాలతో పాటు చైర్‌పర్సన్‌లు, మేయర్ల పదవుల రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ఇప్పటికే ఉత్తర్వులు వచ్చాయి. ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం.. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని అన్‌రిజర్వ్‌డ్ జనరల్ కేటగిరీ కింద వర్గీకరించారు. విజయవాడ నగరం అన్‌రిజర్వ్‌డ్ కావడంతో ..మిగతా 3లో

## క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్

అమరావతిలో నిర్మాణానికి శంకుస్థాపన

గ్లోబల్ టెక్ హబ్ గా అమరావతి

పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడి



2

## గెజిట్ వచ్చాక నోటిఫికేషన్

ఆన్ లైన్‌లో నామినేషన్లను పరిశీలిస్తాం

ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా వెల్లడి

రాజకీయ పార్టీల నేతలతో సమావేశం

(అమరావతి - జయజయహే)



గెజిట్ నోటిఫికేషన్ వచ్చిన తర్వాత స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తామని ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పక్షాల నుంచి అభిప్రాయాలు, సలహాలను సేకరించినట్లు తెలిపారు. ఈ భేటీలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు తగిన ..మిగతా 2లో

# మేయర్ అభ్యర్థి ఎవరు..?

**మొదటి పేజీ తరువాయి...**



బీసీలైనా బరిలో దిగొచ్చు..! కానీ అసలు ట్విస్ట్ ఇక్కడే ఉంది. వైజాగ్‌లో బీసీ ఓటర్లే గెలుపోటములను నిర్ణయించే ప్రధాన శక్తి. ఎందుకంటే విశాఖపట్నంలో బీసీ సామాజిక వర్గమే అత్యధిక శాతంలో ఉంది. దాంతో ఓసీ నేతల పేర్లు వినిపిస్తున్నప్పటికీ.. పార్టీలు మాత్రం బీసీ మహిళల వైపే మొగ్గు చూపుతున్నాయి. మరి రేసులో ఉన్న ఓసీ, బీసీ నేతలు ఎవరు? ఎవరికి ఎక్కువ ఛాన్స్ ఉంది? లెక్కలేంటి? మీరే చదవండి... ముందుగా విశాఖ సమీకరణాలు చూస్తే.. నగర జనాభాలో యాదవ, కాపు, మత్స్యకార, పద్మశాలి వంటి వెనుకబడిన తరగతుల (బీసీ) జనాభా చాలా ఎక్కువ. రిజర్వేషన్ జనరల్ అయినప్పుడు సహజంగానే ఓసీ వర్గాల నేతలు సీటు ఆశిస్తారు. కానీ ఇక్కడ ఓసీలను రంగంలోకి దించితే.. 'బీసీలకు అన్యాయం జరిగిందనే' వ్యతిరేకత వస్తుందేమోనని పార్టీలు ఆలోచనలో పడ్డాయి. అదే ఒక బలమైన బీసీ మహిళను జనరల్ సీటులో నిలబెడితే.. అది బీసీ ఓటర్లను గంపగుత్తగా ఆకర్షించడమే కాకుండా ప్రత్యర్థి పార్టీపై పైచేయి సాధించే ఆయుధం అవుతుంది. అందుకే ఈసారి పోటీ ప్రధానంగా బీసీ వర్సెస్ ఓసీ వ్యూహాల చుట్టూనే నడుస్తోంది. ఇక అభ్యర్థుల విషయానికొస్తే.. వైసీపీలో ప్రధానంగా నాలుగు పేర్లు చర్చల్లో ఉన్నాయి. ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి .. ఈమె బీసీ వర్గానికి చెందిన బలమైన వాయిస్. మొదటి నుంచీ పార్టీకి విధేయురాలిగా ఉంటూ మహిళా విభాగాన్ని నడిపించారు. స్థానికంగా మంచి పట్టు ఉంది. ప్రస్తుతం బీసీ సెంటిమెంట్ బలంగా ఉన్నందున.. వైసీపీ నుంచి అత్యధిక అవకాశాలు వరుదు కళ్యాణికే ఉన్నాయని రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. డాక్టర్ బీశెట్టి సత్యవతి అనకాపల్లి మాజీ ఎంపీ. ఈమె కూడా బీసీ సామాజిక వర్గమే. డాక్టర్‌గా ప్రజల్లో వివాదరహిత ఇమేజ్ ఉంది. అయితే వరుదు కళ్యాణితో పోలిస్తే స్థానిక జీవీఎంసీ రాజకీయాల్లో ప్రత్యక్ష జోక్యం కాస్త తక్కువ కావడం గమనార్హం. ఇక బొత్స ఝాన్సీ ఈమె కూడా బీసీ వర్గానికి చెందిన సీనియర్ లీడర్. ఉత్తరాంధ్రలో బొత్స కుటుంబానికి ఉన్న నెట్‌వర్క్ పెద్ద ప్లస్ పాయింట్. కాకపోతే లోకల్ క్యాడర్ కొత్త ముఖాన్ని కోరుకుంటుందా లేక సీనియారిటీకి మొగ్గు చూపుతుందా అనేది ప్రశ్న. గుడివాడ హిమగౌరి మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ సతీమణి. ఆర్థిక, సామాజిక బలం ఉన్నప్పటికీ.. ఈమె ఓసీ కేటగిరీ కిందకు రావడంతో, బీసీ వర్గాల సమీకరణాల మధ్య ఈమెకు టికెట్ దక్కడం కాస్త సవాలే అని విశ్లేషకులు భావిస్తున్నారు.

మరోవైపు కూటమి (టీడీపీ) క్యాంప్‌లోనూ ఇదే తర్జనభర్జన సాగుతోంది. పల్లా లావణ్య బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సతీమణి. విశాఖలో యాదవ సామాజిక వర్గం చాలా బలంగా ఉంది. ఒకవేళ కూటమి బీసీ కార్డ్ ప్రయోగించాలనుకుంటే.. పల్లా లావణ్యకు అత్యధిక అవకాశాలు ఉండే ఛాన్స్ ఉంది. అలాగే ముక్కా శ్రావణి ఈమె బీసీనే.. మాజీ కార్పొరేటర్. గ్రౌండ్ లెవల్‌లో వార్డుల సమస్యలపై అవగాహన ఉండటం, మున్సిపల్ వ్యవహారాలు తెలిసి ఉండటం ఈమెకు ప్లస్. మరో ముఖ్యమైన పేరు కూడా ఈ బరిలో వినిపిస్తోంది ఆమె నందమూరి తేజస్విని బాలకృష్ణ కుమార్తె, ఎంపీ భరత్ సతీమణి. విశాఖలో ఈ పేరు చాలా ఆసక్తి రేపుతున్నప్పటికీ.. ఈమె ఓసీ కేటగిరీ కావడంతో పాటు, బీసీల కోణంలో ఆలోచిస్తే పార్టీ రిస్క్ తీసుకుంటుందా లేదా అనేది చూడాలి. వైజాగ్‌లో బీసీ సెంటిమెంట్ ఎక్కువగా ఉండటం వల్ల కూటమి కూడా బీసీ మహిళ వైపే మొగ్గు చూపే సూచనలు కనిపిస్తున్నాయి. మొత్తం సమీకరణాలు గమనిస్తే.. సీటు జనరల్ మహిళ అయినప్పటికీ, గ్రౌండ్ లెవల్ బలాన్ని బట్టి వైసీపీ వైపు నుంచి వరుదు కళ్యాణి, కూటమి వైపు నుంచి పల్లా లావణ్య లేదా స్థానిక బీసీ నేతలకే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. ఓసీలకు ఆర్థిక బలం, పరపతి ఉన్నా.. ఓటు బ్యాంకు రాజకీయాల్లో బీసీలదే పైచేయిగా మారేలా ఉంది. మరి ఈ రసవత్తర పోరులో చివరికి టికెట్ ఎవరికి దక్కుతుంది? సాగరతీరంపై ఎవరు విజయం సాధిస్తారు?

# గజం రూ. 1.80 లక్షలు

### తొలి విడతలోనే 366 కోట్లు ఆదాయం

### గతంతో పోలిస్తే 17 శాతం అధికంగా ఆదాయం

### స్టీల్ ప్లాంట్ భూముల తొలి విడత వేలానికి అనూహ్య స్పందన

**(విశాఖపట్నం - జయజయహే)**

తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ దిశగా అడుగులు వేస్తూ, నగరంలో నిరుపయోగంగా ఉన్న తమ భూముల విక్రయ ప్రక్రియను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నగర నడిబొడ్డున ఉన్న హెచ్‌బీ కాలనీలోని భూములకు నేషనల్ ల్యాండ్ మానిటైజేషన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి విడత ఈ-వేలానికి ఊహించని రీతిలో భారీ స్పందన లభించింది. 35 ఏళ్ల క్రితం క్వార్టర్ల కోసం కేటాయించిన ఈ ప్రాంగణం ప్రధాన రహదారి, జాతీయ రహదారికి సమీపంలో ఉండటంతో కొనుగోలుదారులు వేలం పాటలో హోరాహోరీగా పోటీపడ్డారు. ఈ ఈ-వేలంలో విశాఖ రియల్ ఎస్టేట్ డిమాండ్‌ను చాటిచెబుతూ హెచ్‌బీ కాలనీలో గజం భూమి ధర అత్యధికంగా రూ. 1.80 లక్షలు పలికి అందరినీ ఆశ్చర్యపరిచింది. మొత్తం 150 ప్లాట్లను విక్రయించడం ద్వారా ఆర్‌ఐఎన్‌ఎల్‌కు రూ. 366 కోట్లకు పైగా భారీ రాబడి సమకూరింది. గతంతో పోలిస్తే ఈసారి పొందిన ఆదాయం 17 శాతం అధికంగా నమోదు కావడం విశేషం. శిథిలావస్థకు చేరిన క్వార్టర్లను తొలగించి, ఆ నిరర్థక ఆస్తులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తమ ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించుకోగలిగింది. కేంద్ర ప్రభుత్వం 2022లో ఏర్పాటు చేసిన ఎన్‌ఎల్‌ఎంసీ పర్యవేక్షణలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రాధాన్యం లేని ఆస్తుల విలువను వెలికితీసే ప్రక్రియ వేగంగా జరుగుతోంది. విశాఖపట్నంతో పాటు హైదరాబాద్‌లో ఉన్న ఆర్‌ఐఎన్‌ఎల్ ఆస్తులను కూడా త్వరలోనే దశలవారీగా వేలం వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. తొలి విడతలోనే రూ.366 కోట్లు రావడంతో, తదుపరి విడతల్లో జరగబోయే భూముల వేలం ద్వారా స్టీల్ ప్లాంట్‌కు మరిన్ని నిధులు సమకూరి, సంస్థ ఆర్థిక సమస్యల నుంచి బయటపడటానికి మార్గం సుగుమం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

# గెజిట్ వచ్చాక నోటిఫికేషన్

**మొదటి పేజీ తరువాయి...**

రక్షణ కల్పించాలని ఆయా పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో నామినేషన్ల స్వీకరణ విజ్ఞప్తిని పరిశీలిస్తామన్నారు. అయితే కుల, నివాస ధృవీకరణ పత్రాలు త్వరగా జారీ చేయాలన్నారు. మద్యం ప్రవాహాన్ని అడ్డుకోవాలని అన్ని పార్టీలకు సూచించారు. సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అభ్యర్థుల వివిధ సర్టిఫికెట్ల మంజూరు విషయంలో ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. స్థానిక ఎన్నికలకు సంబంధించి నిర్దేశిత విభాగాల నుంచి గెజిట్ నోటిఫికేషన్ రావాల్సి ఉందని, అది రాగానే తదుపరి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధంగా ఉందన్నారు. పండుగ రోజుల్లో ఎలాంటి ఎన్నికల కార్యక్రమాలు నిర్వహించబోమని క్లారిటీ ఇచ్చారు. ఆయా పార్టీలు వ్యక్తం చేసిన అన్ని అభిప్రాయాలు, విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛా వాతావరణంలో, నిష్పాక్షికంగా నిర్వహించాలని కోరుతూ వైఎస్ఆర్‌సీపీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్థానిక పోలీసుల జోక్యం లేకుండా ఎన్నికలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ పార్టీ తరఫున హైకోర్టులో 2 వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. స్థానిక పోలీసుల తీరుపై నమ్మకం లేనందున నామినేషన్ ప్రక్రియ నుంచి ఎన్నికల ప్రక్రియ ముగింపు వరకు రక్షణ కోసం కేంద్ర సాయుధ బలగాలను (పారామిలిటరీ) మోహరించాలని తమ పిటిషన్లలో కోరారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి ప్రతిపాదకులు ఎటువంటి భయాందోళనలు లేకుండా నామినేషన్లు వేసేందుకు వీలుగా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు కల్పించాలని వైఎస్ఆర్‌సీపీ కోరింది. అంతేకాకుండా, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలను నిరోధించేందుకు నామినేషన్ కేంద్రాలు, సున్నితమైన పోలింగ్ స్టేషన్లు, లెక్కింపు కేంద్రాల వద్ద 24 గంటల పాటు సీసీటీవీ నిఘాతో పాటు ప్రత్యక్ష ప్రసారం



# కావేరికి గోదావరి జలాలు

**మొదటి పేజీ తరువాయి...**

కోరుతుండగా నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. మానవీయ కోణంలో చెన్నై తాగునీటి అవసరాలకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. సమావేశానికి ముందు చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విజయ్‌కు తమ నివాసం వద్ద సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛం అందించి, మంగళగిరి శాలువాతో సత్కరించారు. సమావేశం ముగిసిన అనంతరం ఇద్దరు ముఖ్యమంత్రులు కలిసి విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు వెళ్లారు. విజయ్ పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయనకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, అధికారులు గన్నవరం విమానాశ్రయంలో స్వాగతం పలికారు. అనంతరం విజయ్ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ఎంపీ కేశినేని చిన్ని, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఘనంగా ఆహ్వానించారు. ఆలయ ధ్వజస్తంభానికి మొక్కిన అనంతరం, అంతరాలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో విజయ్ పాల్గొన్నారు. వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. విజయ్‌ను చూసేందుకు ఆలయ పరిసరాల్లో అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి కేరింతలు కొట్టారు.

# అవే చర్చలు..!

### కూటమి కొలిక్కి రాని సీట్ల సర్దుబాటు

### టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య కుదరని సయోధ్య

### అగ్రనేతలతో వరుసగా మంతనాలు

**(మంగళగిరి - జయజయహే)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై కూటమి ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మంగళవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబుతో మాధవ్ చర్చిస్తున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటుపై తమ అభిప్రాయాలను చెప్పనున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి టీడీపీ ఏపీ చీఫ్ పల్లా శ్రీనివాసరావు చేరుకున్నారు. రిజర్వేషన్ల జాబితా ఇచ్చి దాని ప్రకారం పోటీ చేసే స్థానాలపై ఓ నిర్ణయానికి రావాలని సూచించారు. ఈ రోజు తాము పోటీ చేయాలనుకుంటున్న స్థానాల జాబితాను సీఎం చంద్రబాబుకు మాధవ్ ఇవ్వనున్నారు. ఇవాళ మధ్యాహ్నం ఒంటి గంటకు డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌తో టీడీపీ నేతలు భేటీ కానున్నారు. జనసేన కేంద్ర కార్యాలయానికి పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు వెళ్లనున్నారు. రిజర్వేషన్ల జాబితా ఆధారంగా తాము పోటీ చేసే స్థానాల జాబితాను జనసేన నేతలు ఇవ్వనున్నారు. రేపు (బుధవారం) స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుండటంతో నేడు లేదా రేపు సీట్ల సర్దుబాటుపై ఓ అవగాహనకు కూటమి పక్షాలు రానున్నాయి.



## క్వాంటం వ్యాలీ

# ట్విన్ టవర్స్

### అమరావతిలో నిర్మాణానికి శంకుస్థాపన

### గ్లోబల్ టెక్ హబ్ గా అమరావతి

### పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడి

**(అమరావతి - జయజయహే)**

అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ శంకుస్థాపన చేశారు. అత్యాధునిక క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా రాజధాని ప్రాంతంలో సుమారు 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. అమరావతిని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఉద్దండరాయునిపాలెంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న క్వాంటం వ్యాలీ 11 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఐకానిక్ ట్విన్ టవర్స్ పనులకు మంత్రి పి. నారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. మొత్తం 37,48,847 చదరపు అడుగుల విస్తీర్ణంతో కలిగిన ఈ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు. క్వాంటం వ్యాలీలో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించాలని తలపెట్టామని, అందులో భాగంగానే ఈ మొదటి రెండు టవర్ల నిర్మాణం ప్రారంభమైందని వివరించారు. రక్షణ, వైద్యం, బ్యాంకింగ్ రంగాలతో పాటు ప్రకృతి వైపరీత్యాల నష్ట నివారణలో క్వాంటం కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. "అమరావతి రాజధాని ప్రాంతంలోని 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్ట్ కోసం 50 ఎకరాల భూమిని కేటాయించి, ఎనిమిది టవర్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ప్రణాళిక రూపొందించారు. అదే సమయంలో, క్వాంటం వ్యాలీ మిషన్ నిర్వహణ కోసం ఒక భవన నిర్మాణం విజయవంతంగా సాగుతోంది. ఇది పూర్తయ్యాక, అక్కడ మిషన్‌కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయవచ్చు. మొత్తం ఎనిమిది భవనాలకు సంబంధించిన నమూనాలు (డిజైన్లు) సిద్ధం చేశాం. వాటిలో రెండింటికి ఈ రోజు శంకుస్థాపన జరిగింది" అని మంత్రి పి.నారాయణ వ్యాఖ్యానించారు.

# వాయుపుత్ర మార్గ్‌కు శ్రీకారం

**మొదటి పేజీ తరువాయి...**

నాలుగు లైన్ల రహదారిని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఈ రహదారి విస్తరణ పనులు సాకారం కావడం సంతోషకరమన్నారు. ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉందని, ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం. అలాగే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.6.31 లక్షల వ్యయంతో మొత్తం 2.2 కిలోమీటర్ల పొడవునా నాలుగు రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టాం" అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశామని పవన్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు మరికొన్ని పనులకు పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

# దీపావళి తర్వాతే ఎండీఆర్ చార్జీలు

**మొదటి పేజీ తరువాయి...**

ఛార్జ్ విధించే అవకాశం ఉంది. కస్టమర్ షాపులో రూ.2,000 కంటే ఎక్కువ విలువైన వస్తువులు కొనుగోలు చేసి యూపీఐ ద్వారా చెల్లింపు చేస్తే, ఆ ఛార్జీని కస్టమర్ భరించాల్సిన అవసరం లేదు. ఈ ఛార్జీలను పూర్తిగా వ్యాపారులు భరించాల్సి ఉంటుంది. ఉదాహరణకు రూ.4,000 కొనుగోలు చేసిన కస్టమర్ కేవలం రూ. 4,000 మాత్రమే చెల్లిస్తారు. టెలికాం, ఇన్సూరెన్స్, రైల్వేలు, పెట్రోల్, డీజిల్ వంటి కొన్ని ప్రత్యేక కేటగిరీలలో రూ. 2,000 దాటిన యూపీఐ చెల్లింపులపై రూ. 5 ఫ్లాట్ ఎండీఆర్ విధించాలనే ప్రతిపాదన కూడా ఉంది. అయితే ఈ నిబంధన అమలైనప్పటికీ, ఈ రుసుమును కూడా కస్టమర్ల నుంచి వసూలు చేయడానికి వీలుండదు. వ్యాపార వర్గాలే దీనిని భరించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సిన ఎండీఆర్ అమలును వాయిదా వేసినప్పటికీ, దీనికి సంబంధించిన కొత్త తేదీని ప్రభుత్వం లేదా ఎన్‌పీసీఐ త్వరలో ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఛార్జీలను పూర్తిగా రద్దు చేస్తారా లేక జనవరి 2027 నుంచి అమలు చేస్తారా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతానికి మాత్రం పండుగ సీజన్ ముగిసే వరకు వ్యాపారులకు ఎటువంటి అదనపు భారం లేదు.



## అన్నపూర్ణాదేవి అలంకారంలో

# దుర్గమ్మ దర్శనం

**జలదంకి, అక్టోబర్ 13: (జయ జయహే)**

నెల్లూరు జిల్లా జలదంకి మండలం క్రిష్ణపాడు గ్రామంలోని శ్రీకృష్ణ ఆశ్రమంలో దసరా శరన్నవరాత్రుల రెండో రోజు శ్రీ దుర్గాదేవి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు సాయి శర్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, మహా నివేదన, విశేష హారతులు నిర్వహించారు. గురువు ద్రోణాదుల పెంచల్ రెడ్డి స్వామి అమ్మవారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కొలువుదీర్చారు. అనంతరం మహాగణపతి పూజ, దేవి ఖడ్గమాలార్చన, సామూహిక కుంకుమార్చనలు సంప్రదాయబద్ధంగా వేదమంత్రాల నడుమ నిర్వహించారు. శరన్నవరాత్రుల మొదటి రోజు అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. రెండో రోజు అన్నపూర్ణాదేవి అలంకారంలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు ఆశ్రమానికి తరలివచ్చారు. అర్చకులు సాయి శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.





## వేలాది పక్షుల కేంద్రం ప్రకృతి రైతు

# గణేష్ వ్యవసాయ క్షేత్రం

**- ప్రతి రైతు పశుపక్షాదుల పట్ల ప్రేమ కలిగి జీవించాలి - జెవి రత్నం,**

**వడ్డాది (జయ జయహే)**

వేలాది పక్షుల కేంద్రం ప్రకృతి రైతు గణేష్ వ్యవసాయ క్షేత్రం అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం వడ్డాదిలో మంగళవారం ఉదయం సయ్యపు రెడ్డి గణేష్ ప్రకృతి ఆధారంగా పంటలు పండించే వ్యవసాయ క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. అనంతరం కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. గణేష్ పొలంలో బంగారు పిచ్చుకలు, కొంగలు, నీటి కాకులు, నత్తగొట్టులు, చిలకలు, గోరింకలు, కత్తెరపిట్టలు, బి ఈటర్స్, అడవి బాతులు ఇలా ఎన్నో రకాల పక్షులు సాయంత్రం సమయంలో వచ్చి తెల్లవారుజామున వెళ్ళిపోతున్నాయి. గణేష్ కు చెందిన రెండు చేపల చెరువులు గట్లు మీద, అక్కడ దేవాలయం ప్రక్కన ఉన్న 300 ఏళ్ల నాటి మర్రిచెట్టు మీద ఈ పక్షులన్నీ రాత్రి సమయంలో విశ్రమిస్తున్నాయి. గణేష్ ఆ పక్షులు అన్నిటికీ ఎటువంటి సమస్యా లేకుండా చూస్తుంటారు. అదేవిధంగా ప్రతి రైతు పశు పక్ష్యాదుల పట్ల ప్రేమ కలిగి జీవించాలని ఆయన కోరారు. ఒక ప్రకృతి రైతు సాధించిన కృషి ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు. పంటలకు మేలు చేసే జీవరాశిని కాపాడుకోవడం ప్రకృతి ఆధారంగా పంటలు పండించే రైతుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధానంగా దిపావళి ఒక్కటే కాదు పండుగ వరకూ, పబ్బాలకూ, ఎవరైనా ప్రముఖులు వచ్చే సమయంలో కాల్చే బాణాసంచా శబ్దాలు ఈ పక్షులు బయోత్పాతానికి గురవుతున్నాయని ఆ పొలాల్లో పని చేస్తున్న వారు ఆందోళన వ్యక్తం చేశారు.



## ఏపీ పోలీస్ అకాడమీ ఎస్పీగా ఆదినారాయణ

**బాధ్యతలు స్వీకరణ**

**అదనపు ఎస్పీ నుంచి ఎస్పీగా పదోన్నతి**

**అమరావతి, అక్టోబర్ 13, జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (ఏపీపీఏ)లో సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా సిహెచ్. ఆదినారాయణ పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు. అదనపు పోలీస్ సూపరింటెండెంట్ హోదా నుంచి ఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన, పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో విశేష సేవలందించారు. 1989వ బ్యాచ్ సబ్ఇన్స్పెక్టర్‌గా పోలీస్ శాఖలో ప్రస్థానం ప్రారంభించిన ఆదినారాయణ, అంబర్‌పేట పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేసుకున్నారు. అనంతరం విశాఖపట్నం జిల్లాలోని ఎలమంచిలి, కోటవురట్ల, చింతపల్లి, ఎస్.రాయవరం, ముంచింగిపుట్టు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. 2001లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి పొందిన ఆయన, విజయనగరం పోలీస్ ట్రైనింగ్ కాలేజీతో పాటు శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, నరసన్నపేట సర్కిళ్లలో బాధ్యతలు నిర్వర్తించారు. 2010లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా పదోన్నతి పొంది విశాఖపట్నం నగర స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేశారు. అనంతరం పాడేరు, పాలకొండ సబ్‌డివిజన్లలో పోలీస్ అధికారిగా, మెరైన్ డీఎస్పీగా సేవలందించారు. 2020లో అదనపు పోలీస్ సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందిన ఆదినారాయణ, విశాఖపట్నం నగరంలో అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్)గా, ఇంటెలిజెన్స్ విభాగంలో విశాఖపట్నం ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారిగా విధులు నిర్వహించారు. అనంతరం సీఐడీ విభాగంలోని గుంటూరు ప్రధాన కార్యాలయంలో సేవలందించారు. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా పోలీస్ శాఖలో వివిధ హోదాలు, విభాగాల్లో పనిచేసి అనుభవాన్ని గడించిన ఆదినారాయణ, తాజాగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం పట్ల పోలీస్ శాఖ అధికారులు, సహచరులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



## వైసీపీ కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ..

**కొయ్యూరు,(జయ జయహే న్యూస్) అక్టోబర్ 14,**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలంలోని శరభన్నపాలెం గ్రామంలో మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్, గ్రీవెన్స్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు గొడ్డేటి మహేష్, తాజా మాజీ సర్పంచ్ కిముడు సత్యనారాయణ, వైస్ సర్పంచ్ త్రిమూర్తులు, ఎం.మాకవరం మాజీ సర్పంచ్ కోడా రాజుబాబు, సుర్ల పవన్, నాగరాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేదల ఆరోగ్యానికి ఉచిత వైద్య సేవలు!

**రాజమహేంద్రవరం : జయ జయహే :**

అక్టోబర్ 13: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో బొమ్మూరు రాఘవేంద్ర కాలనీలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల పర్యవేక్షణలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.మత్సేటి శివసత్య ప్రసాద్ మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పలివెల సత్యనారాయణ మాట్లాడుతూ, ఇటువంటి వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగకరమని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు, యూనిట్ ఇన్‌చార్జి మత్సేటి శివసత్య ప్రసాద్, పలివెల సత్యనారాయణ, బూత్ కన్వీనర్ పితాని రాజు, గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి సాంబారి సతీష్, వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## అభివృద్ధి అజెండాతో ఎన్నికల సమరానికి కూటమి!

**ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం:జయ జయహే : అక్టోబర్ 13**

అభివృద్ధి, సంక్షేమమే తమ విజయానికి బలమని, రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి క్లీన్ స్వీప్ సాధిస్తుందని రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ధీమా వ్యక్తం చేశారు. తిలక్ రోడ్డులోని రెడ్డి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.నగరంలో గత రెండేళ్లలో సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, పుష్కరాల అభివృద్ధికి రూ.250 కోట్లు కేటాయించామని తెలిపారు. డ్రైనేజీ, వరద ముంపు సమస్యల పరిష్కారంతో పాటు గోదావరి రివర్‌ఫ్రంట్, హేవ్‌లాక్ బ్రిడ్జి సుందరీకరణ, స్పోర్ట్స్ కాంప్లెక్స్, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు.బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.రాజమహేంద్రవరంకార్పొరేషన్‌లోని72 వార్డుల్లో టిడిపి , జనసేన, బిజెపి సమన్వయంతో అభ్యర్థుల ఎంపిక చేపడతామని, సీట్ల సర్దుబాటులో త్యాగాలు చేసిన నాయకులకు గుర్తింపు ఇస్తామని చెప్పారు.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గంలో 850 మందికరూ.7,02,36,336 సాయం అందించామని ఎమ్మెల్యే తెలిపారు. తాజాగా 29 చెక్కులు, రెండు ఎల్‌ఓసీల రూపంలో రూ.24,23,557 పంపిణీ చేశామన్నారు. మరో 139 దరఖాస్తులుపరిశీలనలో ఉన్నాయని, సుమారు 6 వేల మందికి కొత్త పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.అనంతరం లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.



## సుదీర్ఘ ప్రజా పోరాటం పై ప్రభుత్వం స్పందించింది. భీశెట్టి

**విజయనగరం (జయ జయహే)**

ఉమ్మడి రాష్ట్రం తో పాటుగా దేశవ్యాప్తంగా 8 రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ కంపెనీ దివాళా అంశం పై సిపిఐ జాతీయ నాయకుడు అగ్రిగోల్డ్ బాధితుల కోసం నిర్విరామంగా గడచిన 12 సంవత్సరాల నుండి పోరాటం చేసిన ముప్పాల నాగేశ్వరావు పోరాటం పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అగ్రిగోల్డ్ బాధితుల ఒరిజినల్ బాండ్లు పరిశీలనకు చర్యలు తీసుకుందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు మంగళవారం మహిళా పోలీస్ స్టేషన్ దగ్గర జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల ఒరిజినల్ బాండ్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలించి బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్బంగా భీశెట్టి మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల కోసం జరిగిన ప్రతి ఉద్యమం లో లోక్ సత్తా బాధితులకు అండగా నిలిచిందని ముప్పాల నాగేశ్వరావు ఈ ఉద్యమాన్ని చాలా ఓపికగా ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించారాని ఒక్క ఉత్తరాంధ్ర లోనే 4.50 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని జిల్లా పోలీసు, సిఐడి పోలీసులు నిర్వహిస్తున్న బాండ్ల పరిశీలన కార్యక్రమం వద్ద బాధితులు కూర్చోడానికి, ఎండ వేడి తగలకుండా ఉండేలానీడ పోలీసులు పిలవటానికి సరిపడే మైక్ సెట్, ఓపికగా ప్రజలకు సమాధానం చెప్పే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చెయ్యాలని ప్రస్తుతం ఉండే సిబ్బంది తో ఐతే వెరిఫికేషన్ మరో నాలుగు నెలలు పడుతుందని తాను జిల్లా ఎస్పీ దృష్టికి ఈ అంశం తీసుకు వెళ్తానని భీశెట్టి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం త్వరగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అయన కోరారు ఈ కార్యక్రమం లో జిల్లా లోని బాధితుల తరపున పోరాటం చేసిన మజ్జి సూరప్పడు తదితరులు పాల్గొన్నారు

## బెజవాడ మేయర్‌గా

# వంగవీటి రాధా?

**మొదటి పేజీ తరువాయి...**

ఇక్కడి నుంచి పోటీ చేసేందుకు అన్ని వర్గాల కీలక నాయకులు ఆసక్తి చూపుతున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సమాచారం ప్రకారం.. నగరంలో మొత్తం 86 వార్డులు ఉన్నాయి. మేయర్ స్థానం అన్‌రిజర్వ్‌డ్ జనరల్‌గా మారడంతో విజయవాడ రాజకీయం ఆసక్తికరంగా మారింది. వంగవీటి రాధాకృష్ణ ఈసారి విజయవాడ మేయర్ బరిలో నిలుస్తారనే చర్చ నగర రాజకీయాల్లో బలంగా వినిపిస్తోంది. రాజకీయ వర్గాల సమాచారం ప్రకారం.. రాధా జనసేన పార్టీలో చేరి మేయర్ రేసులో పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. విజయవాడ సెంట్రల్, ఇతర నియోజకవర్గాల్లో వంగవీటి రంగా అభిమానులు, రాధా మద్దతుదారులు భారీ సంఖ్యలో ఉన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో వంగవీటి రాధాకు మంచి సంబంధాలు ఉన్నాయి. బెజవాడ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు రాధా లాంటి లీడర్ సరైన అభ్యర్థి అవుతారని భావిస్తున్నారు. మేయర్ పదవి అన్‌రిజర్వ్‌డ్ కావడంతో పోటీ తీవ్రంగా ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నగరంలో సొంతంగా ఓటు బ్యాంకు ఉన్న రాధాను మేయర్ అభ్యర్థిగా ప్రకటిస్తే విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయని మద్దతుదారులు భావిస్తున్నారు. పొత్తులో భాగంగా విజయవాడ, మచిలీపట్నం, కాకినాడ మేయర్ స్థానాలను జనసేన కోరుతోందని ప్రచారం ఉంది. మచిలీపట్నం, కాకినాడలో జనసేన సిట్టింగ్ ఎంపీలు ఉండగా.. విజయవాడ నుంచి గ్లాస్ పార్టీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేరు. కానీ పవన్ కల్యాణ్ ఈ స్థానంపై ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్టుగా ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాలు నడిచే స్థానం కావడంతో అందరికీ ప్రత్యేక ఆసక్తి ఉంది. ఇప్పటికే వంగవీటి రాధా.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను వేర్వేరుగా కలిశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి నిర్ణయంలో భాగంగానే.. రాధా పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. కానీ టీడీపీ నుంచే పోటీ చేస్తారా.. లేదంటే జనసేన నుంచి బరిలోకి దిగుతారా అనేది తెలియాల్సి ఉంది. అయితే ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటి అంటే.. వంగవీటి రాధా భార్య పుష్పవల్లి కూడా మేయర్ బరిలో ఉంటారనే ప్రచారం ఎక్కువగా వినిపిస్తుంది. విజయవాడలో పొలిటికల్ ఈక్వేషన్స్ వేగంగా మారుతున్నాయి. టీడీపీలోని ఆశావహులు ఏం చేస్తారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

For a pure tomorrow.. జయహో

# ఐటీ రంగానికి కొత్త సవాళ్లు!

(సి.హెచ్. ప్రతాప్)

భారత యువత ప్రతిభకు ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఐటీ రంగం ఇప్పుడు విధానపరమైన అనిశ్చితిని ఎదుర్కొంటోంది. విదేశాల్లో ఉద్యోగం, స్థిరనివాసం, మెరుగైన భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేసుకున్న నిపుణులకు అమెరికా తాజా నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇవి కంపెనీల వ్యాపారానికే పరిమితమైన పరిణామాలు కావు. ఉద్యోగుల కుటుంబాలు, పిల్లల చదువులు, దీర్ఘకాల జీవన ప్రణాళికలతో ముడిపడిన సమస్యలు. ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే భారత ఐటీ పరిశ్రమకు వ్యాపార వైవిధ్యంతోపాటు ఉద్యోగుల ప్రయోజనాలను కాపాడే కార్యాచరణ అవసరం.

అమెరికా ప్రభుత్వం అక్టోబర్ 8న ఎనిమిది ప్రముఖ సాంకేతిక సంస్థలను శాశ్వత కార్మిక ధ్రువీకరణ కార్యక్రమమైన 'పెర్మ్' నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్, కాగ్నిజెంట్, క్యాప్‌జెమినీ, మైక్రోసాఫ్ట్, అడోబ్ ఈ నిర్ణయం పరిధిలో ఉన్నాయి. ఉద్యోగ ఆధారిత గ్రీన్‌కార్డు ప్రక్రియలో పెర్మ్ కీలక దశ. సంబంధిత సంస్థల కొత్త, పెండింగ్ దరఖాస్తుల నిలిపివేత ఉద్యోగుల శాశ్వత నివాస అవకాశాలను ఆలస్యం చేయవచ్చు.

ఎంతమంది భారతీయులు ప్రభావితమవుతారు? ఈ నిర్ణయంతో పదివేలల్లో భారత ఐటీ నిపుణులు ప్రభావితమయ్యే అవకాశం ఉందని టైమ్స్ ఆఫ్ ఇండియా పేర్కొంది. అయితే ప్రభావిత భారతీయుల ఖచ్చితమైన సంఖ్యను నిర్ధారించే అధికారిక గణాంకం అందుబాటులో లేదు. సంబంధిత సంస్థల్లో పనిచేస్తున్న భారతీయులందరూ ఒకే స్థాయిలో ప్రభావితమవుతారని చెప్పలేం. పెర్మ్ దరఖాస్తు పెండింగ్‌లో ఉన్నవారు, దాఖలుకు సిద్ధమవుతున్నవారికి ప్రత్యక్ష ఆటంకం ఏర్పడవచ్చు. ఇప్పటికే ఉన్న హెచ్--1బీ వీసాలు ఈ నిర్ణయంతో స్వయంచాలకంగా రద్దుకావు.

ఐసీఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం, అక్టోబర్ 2024 నుంచి సెప్టెంబర్ 2025 వరకు నమోదైన 1,17,849 పెర్మ్ దరఖాస్తుల్లో భారత ఐటీ సంస్థల వాటా 2 శాతం కంటే తక్కువ. ఈ గణాంకాన్ని ప్రస్తుతం ప్రభావితమయ్యే భారతీయుల సంఖ్యగా భావించకూడదు; మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి సంస్థల్లోని భారతీయుల వివరాలను కూడా విడిగా పరిశీలించాలి. ఇన్ఫోసిస్ తమ వ్యాపారంపై గణనీయమైన ప్రభావం ఉండదని తెలిపినప్పటికీ, ఉద్యోగుల వ్యక్తిగత అనిశ్చితిని విస్మరించలేం.

భారత సంస్థలు అమెరికాలో స్థానిక నియామకాలు, భారత్ నుంచి సేవలందించడం, ఇతర దేశాల్లో సేవా కేంద్రాల ఏర్పాటుతో వీసాలపై ఆధారాన్ని తగ్గిస్తున్నాయి. ఈ వ్యూహాన్ని మరింత పటిష్ఠం చేయాలి. ఐరోపా, ఆసియా, పశ్చిమాసియా మార్కెట్లలో అవకాశాలను విస్తరించాలి. కొత్త మార్కెట్లలో ప్రవేశానికి స్థానిక అవసరాలు, సమాచార రక్షణ నిబంధనలు, భాషలపై అవగాహన పెంచుకోవాలి. ఒక్క మార్కెట్‌లో విధాన మార్పు మొత్తం వ్యాపారాన్ని కుదిపేయకుండా సిద్ధపడాలి.

దేశీయంగా కృత్రిమ మేధ, సైబర్ భద్రత, క్లౌడ్ సేవలు, సమాచార విశ్లేషణలో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. కళాశాలలు, పరిశ్రమలు కలిసి వాస్తవ ప్రాజెక్టులపై విద్యార్థులకు శిక్షణ అందించాలి. సేవలతోపాటు స్వదేశీ సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, పరిశోధన, మేధోసంపత్తి సృష్టిని ప్రోత్సహించాలి. చిన్న పట్టణాల్లో నాణ్యమైన సాంకేతిక ఉద్యోగాలను విస్తరించాలి. విదేశాల నుంచి తిరిగివచ్చే నిపుణుల అనుభవాన్ని దేశీయ సంస్థలు వినియోగించుకునే అవకాశాలు కల్పించాలి.

ప్రభావిత ఉద్యోగులకు సంస్థలు స్పష్టమైన సమాచారం, న్యాయసహాయం, ప్రత్యామ్నాయ ఉద్యోగ ప్రణాళికలు అందించాలి. ప్రభుత్వ స్థాయిలో చర్చల ద్వారా భారత నిపుణుల ప్రయోజనాలను కాపాడాలి. నియామకాల్లో పారదర్శకత, సంబంధిత దేశాల నిబంధనల పాటింపును పరిశ్రమ నిరంతరం సమీక్షించాలి. అనిశ్చితి భారాన్ని ఉద్యోగుల కుటుంబాలే భరించే పరిస్థితి రాకూడదు.

ప్రపంచంతో అనుసంధానం భారత ఐటీ బలం. దానికి దేశీయ ఆవిష్కరణలు, విస్తృత మార్కెట్లు తోడైతే కొత్త సవాళ్లను ఎదుర్కోగలం. మన ప్రతిభకు విదేశాల్లో అవకాశాలు కావాలి; స్వదేశంలోనూ భరోసా కలిగించే భవిష్యత్తు నిర్మించాలి!

# క్రీడా శక్తిగా భారత్ ఎప్పుడెదుగుతుంది?




క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాకుండా ఒక దేశ ప్రతిష్ఠను, యువత ప్రతిభను, ప్రభుత్వ ప్రాధాన్యతలను ప్రపంచానికి చాటిచెప్పే శక్తివంతమైన వేదిక. ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి అంతర్జాతీయ పోటీల్లో భారత క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నప్పటికీ, మన క్రీడారంగం ఇంకా ఆశించిన స్థాయికి చేరుకోవాల్సి ఉంది. ముఖ్యంగా క్రీడాకారులకు అవసరమైన శిక్షణ, మౌలిక వసతులు, ఆర్థిక సహాయం, ప్రోత్సాహం వంటి అంశాల్లో మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. ఆదివారం నాడు జపాన్‌లోని అచినగాయాలో 20వ ఆసియా గేమ్స్ ముగిశాయి. సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు నాలుగువరకు జరిగిన క్రీడల్లో 45 దేశాలు, ఒక సంస్థ నుంచి 10,787 మంది క్రీడాకారులు పాల్గొన్నారు .దాదాపు సగం మంది మహిళలు పాల్గొన్నారని అంచనా. ఈ పోటీలకు 56 కోట్ల డాలర్లు ఖర్చు కాగా 30శాతం ప్రాయోజిత సంస్థ నుంచి నిధులు వచ్చాయి.చైనా తన ఆధిపత్యాన్ని కొనసాగించగా భారత్ గతం కంటే తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. అయితే ప్రతిష్ఠాత్మకంగా భావించే బంగారు పతకాల సాధనలో వెనుకబడింది. గతంలో జనాభా విషయంలో ముందున్న చైనాను మనదేశం వెనక్కు నెట్టింది.ఇరు దేశాలూ దాదాపు ఒకే సంఖ్యలో జనాలను కలిగి ఉన్నప్పటికీ చైనా తాజా ఆసియా క్రీడల్లో 169 బంగారు పతకాలతో సహా మొత్తం 341 గెలుచుకోగా మనం 21 స్వర్ణాలతో సహా అన్నీ కలిగిపి 85 మాత్రమే తెచ్చుకొని నాలుగవ స్థానంలో నిలిచాం.మనతో సమంగా ఒక చిన్నదేశం ఉజ్బెకిస్తాన్ 21 స్వర్ణాలు సాధించింది. ఆసియా క్రీడలు, ఒలింపిక్ పోటీలలో మనదేశ క్రీడాకారులు సాధించిన విజయాలను కచ్చితంగా అభినందించాల్సిందే.అనేక మంది అనుభవాలు, పట్టుదలను చూసినపుడు వారి స్వయంకృషి, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో పోల్చితే ప్రభుత్వాలు ఇస్తున్న మద్దతు తీరుతెన్నులను అంతే కరాఖండితంగా విమర్శించాల్సిందే. అన్ని దేశాలూ ఇలానే ఉన్నాయా ? లేవు. చైనా సాధిస్తున్న ఆర్థిక విజయాలను చూసి అది నిరంకుశ ప్రభుత్వమండీ, బలవంతగా చేయిస్తారు అని సొల్లు కబుర్లు చెప్పే పడక కుర్చీరాయుళ్లు ఎక్కడబడితే అక్కడ కనిపిస్తారు. పోనీ మిగతా దేశాలన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థలు అనుకుంటే ఆ దేశాల మాదిరి మనం ఎందుకు సాధించటం లేదు. నూతన ఆవిష్కరణలు చేసే శాస్త్రవేత్తలు, పరిశోధకులను గుర్తించటం, ప్రోత్సాహకాలు ఎలా అవసరమో క్రీడాకారులకూ అదే వర్తిస్తుంది.ఈ పని ఎవరు చేయాలి ? జపాన్ పోటీలకు వెళ్లిన ఒక యువతి తన బూట్లు, ఇతర అవసరాల కోసం మేకలను అమ్ముకోవాల్సి వచ్చిందన్న వార్తలను చదివిన తరువాత ఈ దేశానికి ఏమైంది, పాలకులు, ఉన్నత అధికార యంత్రాంగానికి చర్మం అంత మెక్కిందా అన్న సందేహాలు కలుగుతున్నాయి. అంతన్నాడింతన్నాడే గంగరాజు ముంతమామిడి పండన్నాడే గంగరాజు అన్నట్లుగా ఖేలో ఇండియా, ఇతరంగా ఎన్ని కబుర్లు చెప్పినా ఆచరణలో అదేమీ కనిపించటం లేదు. నూతన ఆవిష్కరణలు, క్రీడల్లో ప్రతిభాపాటవాలు ఎంతగా ప్రదర్శితమైతే అంతగా ప్రపంచంలో దేశ ప్రతిష్ట ఇనుమడించుతుంది. మనదేశంలో ఏటా క్రీడలకు కేటాయిస్తున్న సొమ్ము 40 నుంచి 53 కోట్ల డాలర్లవరకు ఉంది. అదే చైనాలో 2,000 నుంచి 3,300 కోట్ల డాలర్లు. చైనాలో చిన్నా, పెద్ద స్టేడియాలు 1,70,000 ఉండగా మనదేశంలో వెయ్యి స్టేడియాలు, వాటిలో అంతర్జాతీయ ప్రమాణాలు ఉన్నది కేవలం వందచోట్ల మాత్రమే. పెద్ద మొత్తంలో రాబడి వచ్చే క్రికెట్ స్టేడియాల గురించి చెప్పనవసరం లేదు, పోనీ వాటి ద్వారా వస్తున్న ఆదాయాన్ని ఇతర క్రీడలకు వెచ్చిస్తున్నారా అంటే అదీ లేదు. చైనాలో నాలుగు నుంచి ఆరు సంవత్సరాల వయస్సున్న బాలబాలికలలో ఉన్న ప్రతిభను దేశవ్యాపితంగా గుర్తించి వారిలో జిమ్నాస్టులుగా ఎవరు పనికి వస్తారు, ఎత్తు అవసరమైన వాలీబాల్, బాస్కెట్ బాల్ వంటి క్రీడలకు ఎవరు అన్నది గుర్తించి వారిని ప్రత్యేకమైన క్రీడా పాఠశాలలకు పంపుతారు. ఖేలో ఇండియా పథకాన్ని 2017లో ప్రారంభించారు.దేశాన్ని ప్రపంచ క్రీడాశక్తిగా మారుస్తామని చెప్పారు. అంతకు ముందున్న పథకాలన్నింటినీ దీన్లో విలీనం చేశారు.బడ్జెట్ కేటాయింపులు నామమాత్రం. తగిన ప్రణాళికలు, కేంద్రంరాష్ట్రాల మధ్య సమన్వయం లేకపోవటంతో నిర్దిష్ట కార్యక్రమాలకు కేటాయించిన నిధులను ఖర్చు చేయకపోవటం, ఇతర అవసరాలకు మళ్లించినట్లు ఒక పార్లమెంటరీ కమిటీ నివేదిక పేర్కొన్నది.క్రీడాకారులకు రవాణా, ఆహారం సమకూర్చటం వంటి అంశాల్లో కూడా అనేక ఫిర్యాదులు ఉన్నాయి. నిధుల కేటాయింపు లేకుండా ఎన్ని కబుర్లు చెప్పినా ప్రయోజనం లేదు. మనదేశంలో 2024-25లో కేంద్రం, రాష్ట్రాలు కేటాయించిన మొత్తం రు.12,50014,600 కోట్ల మధ్య ఉండగా చైనా 85వేల నుంచి లక్ష కోట్లు కేటాయించింది.చైనా క్రీడా పరిశ్రమ విలువ 750 బిలియన్ డాలర్ల నుంచి లక్ష కోట్ల వరకు ఉండగా మనదేశంలో 1520 బిలియన్ డాలర్లు మాత్రమే ఉంది. వివిధ అంతర్జాతీయ క్రీడల్లో మన క్రీడాకారుల రికార్డులు పేలవంగా ఉన్నాయి. అది యుపిఏ పాలన అయినా ఎన్‌డిఏ ఏలుబడిలో కూడా అదే తీరు.చైనా విషయానికి వస్తే 2010 నుంచి ఆసియాలో ప్రథమ, ఒలింపిక్స్‌లో ద్వితీయ స్థానంలో కొనసాగుతోంది.అమెరికాను అధిగమించాలనే లక్ష్యంతో ముందుకుపోతోంది.పారిస్ పోటీలలో అమెరికాతో సమంగా బంగారు పతకాలను పొందింది. అమెరికన్లు మొత్తం 126 సాధించగా చైనీయులు 91 పొందారు.మనదేశం బంగారు పతకాలకు సుదూరంగా ఉండటమే కాదు, ఇతర పతకాలూ చెప్పుకోదగ్గ స్థాయిలో లేవు. ఆసియా క్రీడల్లో గతంలోనూ, తాజాగా నాలుగో స్థానంలో మనదేశం ఉంది. కమ్యూనిస్టులు చైనాను ఐక్యరాజ్యసమితిలోనే కాదు, ఒలింపిక్స్‌లో కూడా 1980వరకు గుర్తించలేదు. తొలిసారి 1984 లాస్ ఏంజల్స్‌లో ఐదు స్వర్ణాలతో బోణీ చేసింది. బీజింగ్ ఒలింపిక్స్ 2008లో గరిష్టంగా 48 సాధించింది. అంతర్జాతీయ స్థాయి అథ్లెట్‌ను తయారు చేయాలంటే పది'పన్నెండు సంవత్సరాలు పడుతుంది. పది నుంచి పదిహేనువేల గంటలపాటు సాధన చేయాల్సి ఉంటుంది. ఇది చిన్నతనం నుంచే సాధ్యం.ఇందుకయ్యే ఖర్చు కూడా ఎక్కువే. ప్రభుత్వాలు భరిస్తే తప్ప మనవంటి దేశాల్లో సామాన్యులకు సాధ్యం కాదు. క్రీడల నుంచి రిటైరైన తరువాత గౌరవ ప్రదమైన వేతనంతో కూడిన ఉపాధి లేకపోతే వారి పరిస్థితి అగమ్యగోచరమే. మనదేశం తరఫున అంతర్జాతీయ పోటీల్లో ప్రాతినిధ్యం వహించేవారిలో 35 నుంచి 40శాతం వరకు పంజాబ్, హర్యానాల నుంచే ఉంటున్నారు. వాటి జనాభాతో పోలిస్తే ప్రాతినిధ్యం చాలా ఎక్కువ. ఇతర రాష్ట్రాలు ఎందుకు వాటి మాదిరి ప్రోత్సహించటం లేదన్నది ప్రశ్న.ఉన్నంతలో దక్షిణాదిలో తమిళనాడు, కేరళ ముందున్నాయి.ప్రైవేటు స్కూళ్లకు ఆటస్థలాలు లేకపోయినా తలితండ్రులు ఎగబడి వాటిలో పిల్లల్ని చేర్చటం చూస్తున్నాం. విద్యారంగ నిపుణుల అంచనా ప్రకారం ప్రవేటు లేదా ప్రభుత్వ స్కూళ్లలో 1.2లక్షల నుంచి 1.5లక్షల వరకు పియిటిలు ఉన్నారు. అయితే కనీసంగా 5.5 నుంచి ఆరులక్షలు అవసరం. కర్ణాటకలో 45 తెలంగాణాలో 38శాతం స్కూళ్లలో పియిటిలు లేరన్నది ఒక సమాచారం. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం ఒక క్రీడాశక్తిగా ఎదగాలంటే కేవలం పథకాలు, ప్రకటనలు సరిపోవు. ప్రతిభను చిన్ననాటి నుంచే గుర్తించి శాస్త్రీయ శిక్షణ అందించడం, ప్రతి ప్రాంతంలో నాణ్యమైన క్రీడా మైదానాలు ఏర్పాటు చేయడం, అవసరమైన నిధులను సక్రమంగా వినియోగించడం, క్రీడాకారులకు పోటీలు మరియు శిక్షణ సమయంలో పూర్తి సహకారం అందించడం అత్యవసరం. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీసి సమాన అవకాశాలు కల్పించాలి. క్రీడాకారుల విజయాలను దేశ గౌరవంగా భావించి ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు, విద్యాసంస్థలు, సమాజం సమన్వయంతో పనిచేసినప్పుడే భారత్ ప్రపంచ క్రీడా వేదికపై అగ్రస్థానాన్ని సాధించగలదు.

ఎన్.సీతారామయ్య
9440972048

# ధరల సెగ.. మార్కెట్ల జోరు!

(సి.హెచ్. ప్రతాప్)




**1. ఆందోళన కలిగిస్తున్న ద్రవ్యోల్బణం!**

సెప్టెంబరులో దేశ రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి పెరిగింది. ఆగస్టులో ఇది 4.83 శాతంగా ఉన్నట్లు కేంద్ర గణాంక మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఆహార ద్రవ్యోల్బణం 5.97 శాతం నుంచి 7.74 శాతానికి ఎగసింది. గ్రామీణ ప్రాంతాల్లో ధరల పెరుగుదల 6.08 శాతం కాగా, పట్టణాల్లో 4.88 శాతంగా నమోదైంది. ముఖ్యంగా నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల కుటుంబ బడ్జెట్లపై ఒత్తిడి పెంచుతోంది. రిజర్వ్ బ్యాంకు నిర్దేశించుకున్న నాలుగు శాతం లక్ష్యంతో పోలిస్తే తాజా ద్రవ్యోల్బణం అధికంగా ఉంది. ఈ పరిస్థితుల్లో వడ్డీరేట్లు, వినియోగ వ్యయంపై ప్రభావాన్ని ఆర్థిక నిపుణులు పరిశీలిస్తున్నారు. ధరలను అదుపులో ఉంచడంతోపాటు సరఫరాను మెరుగుపరచడం అత్యవసరంగా మారింది.

**2. స్టాక్ మార్కెట్లలో భారీ లాభాలు!**

మంగళవారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,109.10 పాయింట్లు పెరిగి 73,033.78 వద్ద ముగియగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 358.60 పాయింట్ల లాభంతో 22,721.95కు చేరింది. ఐటీ రంగ షేర్ల కొనుగోళ్లు మార్కెట్‌కు ప్రధాన బలాన్నిచ్చాయి. నిఫ్టీ ఐటీ సూచీ 5.2 శాతం ఎగసి 17 నెలలకుపైగా కాలంలో అత్యుత్తమ రోజువారీ పెరుగుదలను నమోదు చేసింది. హెచ్‌సీఎల్‌టెక్ షేరు 8.4 శాతం, టీసీఎస్ 6.8 శాతం లాభపడ్డాయి. మొత్తం 16 ప్రధాన రంగాల్లో 15 రంగాల సూచీలు పెరిగాయి. అయితే అంతర్జాతీయ ముడిచమురు ధరలు 100 డాలర్లపైనే ఉండటం, పశ్చిమాసియా అనిశ్చితి కొనసాగడం వల్ల మార్కెట్లలో అప్రమత్తత అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.

**3. హెచ్‌సీఎల్‌టెక్ లాభాల్లో 21 శాతం వృద్ధి!**

ప్రముఖ ఐటీ సంస్థ హెచ్‌సీఎల్‌టెక్ జూలై--సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.5,132 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే లాభం 21.2 శాతం పెరిగింది. కంపెనీ ఆదాయం 11.5 శాతం వృద్ధితో రూ.35,620 కోట్లకు చేరింది. నిర్వహణ లాభాల మార్జిన్ 18.2 శాతంగా నమోదైంది. షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఈ త్రైమాసికంలో 325.8 కోట్ల డాలర్ల కొత్త ఒప్పందాలు సాధించింది. స్థిర మారక విలువల్లో వార్షిక ఆదాయ వృద్ధి అంచనాను 2.5--4 శాతంగా సవరించింది. అడ్వాన్స్‌డ్ ఏఐ విభాగం వార్షికీకరించిన ఆదాయం 21.9 కోట్ల డాలర్లకు చేరింది. కృత్రిమ మేధ రంగంలోని అవకాశాలు పెరుగుతున్నప్పటికీ ప్రపంచ డిమాండ్ అనిశ్చితంగా ఉందని యాజమాన్యం పేర్కొంది.

**4. బలపడుతున్న రూపాయి.. ఆర్‌బీఐ చర్యల ప్రభావం!**

డాలరుతో పోలిస్తే భారత రూపాయి మంగళవారం మరింత బలపడింది. విదేశీ మారక మార్కెట్లో ఒక దశలో డాలరుకు రూ.95.0725 స్థాయికి చేరిన రూపాయి, చివరకు రూ.95.28 వద్ద ముగిసింది. గత ముగింపుతో పోలిస్తే సుమారు 0.5 శాతం పుంజుకుంది. డాలర్లపై డిమాండ్ తగ్గించేందుకు రిజర్వ్ బ్యాంకు తీసుకున్న నియంత్రణ చర్యలు ఇందుకు దోహదపడ్డాయి. ఆధారమైన లావాదేవీలు లేకుండా నిర్వహించే కొన్ని విదేశీ మారక డెరివేటివ్ ఒప్పందాల పరిమితిని 10 కోట్ల డాలర్ల నుంచి 50 లక్షల డాలర్లకు తగ్గించింది. ఈ చర్యలు రూపాయికి మద్దతుగా నిలిచాయి. రూపాయి బలోపేతం దిగుమతిదారులకు ఊరటనిచ్చే అవకాశం ఉన్నప్పటికీ చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు సవాళ్లుగానే ఉన్నాయి.

## శరన్నవరాత్రుల ప్రత్యేక శీర్షిక-4వ రోజు

# మహా చండీ అలంకరణ




**పూజా విశేషాలు**

చీర రంగు: ఎరుపు

పూల రంగు: ఎరుపు - ఎర్ర మందారాలు, ఎర్ర గులాబీల

**నైవేద్యం:**

కదంబం, చక్కెర పొంగలి, పులిహోర, లడ్డు, రవ్వకేసరి, కట్టె పొంగలి, పులిహోర గారెలు కూడా పెడతారు.

**పారాయణం:**

చండీ సప్తశతి, లలితా సహస్రనామాలు, ఖడ్గమాల పారాయణ చేస్తే ఉత్తమం.

**దర్శన ఫలితం**

ఈ రోజు అమ్మను భక్తితో పూజిస్తే విద్య, కీర్తి, సంపదలు లభిస్తాయి, శత్రువులు మిత్రులుగా మారతారు, ఏ కోరికలైనా నెరవేరుతాయని, కాలసర్ప, కుజ దోషాలు తొలగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**విశిష్టత నైవేద్యం**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో 4వ రోజు నా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ శ్రీ మహాచండీదేవి గా దర్శనమిస్తారు. ఇది అత్యంత శక్తివంతమైన, పవిత్రమైన అలంకారంగా భక్తులు భావిస్తారు.

**కథ**

దేవతల కార్యసిద్ధి, దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం మహాలక్ష్మీ, మహాకాళీ, మహాసరస్వతీ త్రిశక్తి స్వరూపిణిగా మహాచండీ ఆవిర్భవించింది.

శ్రీ మహాచండీ అమ్మవారిలో అనేకమంది దేవతలు కొలువై ఉన్నారు. అందుకే ఈ అమ్మను పూజిస్తే సకల దేవతలను పూజించినట్టే.

పురాణాల ప్రకారం ఈ చండీదేవి మహిషాసురునితో పాటు ఎంతోమంది రాక్షసులను సంహరించి లోకకల్యాణం చేసింది.

రచన
ఏ. బాల సౌజన్య కుమారి
తెలుగు ఆచార్యులు,
నంది అవార్డు గ్రహీత,
ఆధ్యాత్మిక వేత్త,
ప్రవచనకర్త.





# జడ్యాడ దళితుల దాడి నిందితులను శిక్షించాలి

### జిల్లా దళిత సంయుక్త మండలి డిమాండ్

**టెక్కలి అక్టోబర్ 13 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం మారుమూల గ్రామమైన జ డ్యాడ దళితుల పై విచక్షణ రహితంగా కులం పేరుతో కర్రలతో దాడి చేసి దూషించిన ఆదిపత్య కులానికి చెందిన కింతలి హరినాథ్, కింతలి నరేష్, హనుమంతు శివకుమార్, కొర్ల జయ కృష్ణ, హనుమంతు నరేష్, గండేటి ప్రవీణ్ కుమార్, కూన కార్తీక్, తమ్మి నాన శాంతారావు ,గంధం సాహిత్, రాపాక నేతాజీ లను భారతీయ చట్టం ప్రకారం తక్షణశీ శిక్షించాలని జిల్లా దళిత సంఘాల సంయుక్త మండలి కన్వీనర్, కుల నిర్మూలన పోరాట సమితి ఉపాధ్యక్షులు మిస్కా కృష్ణయ్య టెక్కలి అంబేద్కర్ భవనం లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్ చేశారు.జిల్లా దళిత సంఘాల జేఏసీ నాయకులు చల్లా రామారావు, బెలమర ప్రభాకరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 16న గ్రామంలో జరిగిన దాడి ని రాజకీయంగా గ్రామ దళితులను మరింత తూ లనాడుతున్నారని నేటి వరకు నందిగాం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేస్తుందని , ఆరోపించారు..నిందితులను తక్షణమే అరెస్టు చేయకపోతే ఈనెల 26న నందిగాం పోలీస్ స్టేషన్ ఎదురుగా నిరసన కార్యక్రమాన్ని చేపడతామని పలువురు ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా దళిత సంయుక్త ప్రతినిధులు పాల్గొన్నారు



# కూటమి ప్రభుత్వంతోనే మత్స్యకారులకు ప్రత్యేక గుర్తింపు

### టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు

**భీమిలి (జయ జయహే)**

మత్స్యకారులకు అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం అండగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు.భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశానుసారం మత్స్యకారుల కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమంలో గంటా నూకరాజు పాల్గొన్నారు. భీమిలి జోన్ 3వ వార్డులో కోటా డీలర్లు ఉసిరికల బంగార్రాజు, సత్యనారాయణ డిపోల వద్ద జరిగిన కార్యక్రమంలో విఆర్వో ప్రసాద్ తో కలసి గంటా నూకరాజు పాల్గొని మత్స్యకారుల లబ్ధిదారులకు 50 కేజీల బియ్యంతో పాటు ఒక్కొక్క కేజీ చొప్పున బంగాళదుంపలు, ఉల్లిపాయలు, కందిపప్పు, పంచదార, ఆయిల్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారుల జీవనవిధానం మెరుగుకై అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతిపథం వైపు అడుగులు వేస్తుందని అన్నారు. మత్స్యకారుల వేట సామాగ్రిని సబ్సిడీపై అందించే క్రమంలో గాని, ఆయిల్ సబ్సిడీ ఇచ్చే క్రమంలో గాని, విపత్తుల సమయంలో గాని, వేటకు వెళ్లలేని స్థితిలో మత్స్యకారుల కుటుంబాలను ఆదుకొనే క్రమంలో గాని అనుక్షణం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# సేవాభావం కలిగిన స్వచ్ఛంద సేవకులను రెడ్‌క్రాస్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది

### రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి.రామారావు

**శ్రీకాకుళం. - (జయ జయహే )**

సమాజ సేవలో నిరంతరం ముందుండే స్వచ్ఛంద సేవకులను గుర్తించి ప్రోత్సహించడం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన లక్ష్యాలలో ఒకటని రెడ్‌క్రాస్ రాష్ట్ర అధ్యక్షులు వై.డి. రామారావు అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లాకు చెందిన పొన్నాడ.రవికుమార్‌కు రెడ్‌క్రాస్ ఐకాన్ బ్యాడ్జిని అందజేసి, ప్రజలకు సేవ చేయాలనే తపనతో పనిచేసే వ్యక్తులకు ప్రోత్సాహాన్ని అందిస్తుందని, నేటి నుండి మీరు కూడా పోషక సభ్యులని, విపత్తుల సమయంలో బాధితులకు సహాయం అందించడం, ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, నిరుపేదలు, నిస్సహాయులకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల్లో స్వచ్ఛంద సేవకుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. సంస్థ చేపట్టే సేవా కార్యక్రమాల విజయానికి వాలంటీర్లే వెన్నెముక అని, వారి సేవలను గుర్తించి గౌరవించడం సంస్థ బాధ్యతని వివరించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ పి.రామ చంద్ర రాజు, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పి.జగన్మోహనరావు, పొన్నాడ.రవి కుమార్ ప్రసంగించారు ఈ ఆహ్లాదకర కార్యక్రమంలో రెడ్ క్రాస్ కార్యదర్శి బలివాడ.మల్లేశ్వర రావు, కోశాధికారి దుర్గా శ్రీనివాస్, ఎంసీ మెంబెర్ పి.శ్రీకాంత్ నెహ్రూ యువజన అవార్డు గ్రహీత పెంకి.చైతన్య, గాంధీ స్మృతివనం నిర్వాహకులు రెడ్ క్రాస్ జీవితకాలసభ్యులు, శాస్త్రి, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి అభివృద్ధికి నూతన రహదారులు

### తుడా ఆధ్వర్యంలో నిర్మాణ పనులకు శ్రీకారం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13, జయ జయహే**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా తుడా నిధులతో చేపట్టనున్న నూతన రహదారుల నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం వర్చువల్‌గా పనులను ప్రారంభించగా, మంగళవారం తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు, ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, తుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమాన అభివృద్ధికి కృషి చేస్తున్నామని, రహదారుల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రహదారుల పనులను నిరంతరం పర్యవేక్షించి, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తుడా అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సుందర నగరం లక్ష్యం చెత్తతో నిత్యమూ,,,

### ఈ కాలుష్యానికి కారకులు ఎవరు?

### తుంగలో తొక్కిన స్వచ్ఛభారత్ ఆశయాలు

**టెక్కలి అక్టోబర్ 13 జయ జయహే**



శ్రీకాకుళం జిల్లా జిల్లా ప్రధాన కేంద్రం తర్వాత పిలిచే రెండవ జిల్లా కేంద్రం టెక్కలి మండల కేంద్రం, ప్రముఖ నియోజకవర్గం, డివిజన్, రైల్వే స్టేషన్, కలిగివున్న టెక్కలి కేంద్రం, ప్రభుత్వం మంచి ఆశయాలు లక్ష్యాలు తో అత్యంత వేగంగా సుందరీకరణ జరుగుతుంది, అయితే ప్రజా ప్రతినిధుల ఆదేశాలను, ఉన్నతాధికారుల లక్ష్యాలను పట్టణ సుందరీకరణకు తిలోదకాలు ఇస్తున్నది ప్రజలా సంబంధిత ప్రభుత్వ శాఖలా అనేది పలువురు స్థానికలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. టెక్కలి పట్టణంలో పలు ముఖ్య కూడళ్లు, జాతీయ రహదారి కి ఇరువైపులా వ్యాపారులు, స్థానికులు ఇష్టానుసారంగా చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేసి పాదచారులు పర్యాటకులు, ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తూ కాలుష్య నియంత్రణ లేకుండా నిర్లక్ష్య వైఖరితో రహదారులు చెత్తాచెదారంతో నింపుతున్నారు, కనీస పరిసరాల పరిశుభ్రత లేకుండా స్వచ్ఛభారత్ ఆశయాలు తుంగలో తొక్కుతున్నారని, ప్రజా ప్రతినిధులు ,అధికారుల లక్ష్యాలను నీరుగారిస్తున్నది ఎవరన్నది స్థానిక ప్రజలకు తెలుసు , పండగ పర్వ దినాల్లో ఈ చెత్త చెదారం మరింత ఎక్కువై అమాయక చిన్నారులు రోగాల బారిన పడే పరిస్థితులు దాపరించకుండా తక్షణ చర్యలు బాధ్యతగా ప్రతి ఒక్కరు ఆలోచించాలని పర్యావరణహితవర్లు కోరుతున్నారు.

# టెక్కలి నియోజకవర్గాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలి

### ప్రభుత్వం రైతులను ఆర్థికంగా ఆదుకోవాలి

### సిపిఎం ప్రతినిధులు డిమాండ్

**టెక్కలి అక్టోబర్ 13 జయ జయహే**




శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి నియోజకవర్గం టెక్కలి, నందిగాం, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, వ్యవసాయ రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యవర్గ ప్రతినిధులు కే మోహన్ రావు, నంబూరు షణ్ముఖరావు డిమాండ్ చేశారు. టెక్కలి సిఐటియు కార్యాలయంలో జరిగిన సీఎం విస్తృతస్థాయి సమావేశం కొల్లి ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది, రైతులకు బ్యాంకులు పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలను మంజూరు చేసి రైతుల్ని ఆదుకోవాలని సిపిఎం సభ్యులు డిమాండ్ చేశారు. గ్రామాల్లో 200 రోజులు ఉపాధి పనులు కల్పించాలని అన్నారు, ప్రతి రైతుల పాసు పుస్తకాలలో తప్పులను పరిశీలించేందుకు ఫారం 31 ఇవ్వాలని, జిల్లాలోని ఢీ పట్టా భూములను తక్షణమే సర్వే చేసి నాణ్యమైన వాసు పుస్తకాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బ గాది వాసుదేవరావు, సాలిన సాంబమూర్తి, హనుమంతు ఈశ్వరరావు, కె డేనియల్, ఉర్జాన లక్ష్మణరావు ,ఇప్పిలి మల్లేశ్వరరావు, ప్రసాదు, దొడ్ల మల్లేష్, టి ,రామ్మూర్తి ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తమ్మ తల్లి జాతరలో హెలికాప్టర్ రైడ్

### రాష్ట్ర పండగగా కొత్తమ్మ తల్లి సంబరాలు

**టెక్కలి అక్టోబర్ 13 జయ జయహే**




శ్రీకాకుళం జిల్లా ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర పండగగా కోటబొమ్మాలి కొత్తమ్మ తల్లి జాతర ను భక్తి పూర్వకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేశారు. జాతరలో భాగంగా హెలికాప్టర్ రైడ్ టూరిజమును ను భక్తుల కోసం ఏర్పాటు చేశారు, కేంద్ర విమాన యానా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు హెలిక్యాప్టర్ రైడ్ ను మంగళవారం ప్రారంభించారు. ఈనెల 13 నుంచి 15 వరకు హెలి రైడ్ టూరిజము జరగనుంది, ఉదయం 8:30 నుంచి సాయంత్రం 5:30 వరకు హెలి టూరిజం నిర్వహిస్తారు. హెలికాప్టర్ రైడ్ కు టికెట్ ధర రూ 999 ఉంటుందని, రోజుకి 260 మంది పర్యాటకులకు అవకాశం ఉంటుందని రైడ్ ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు.




# రాష్ట్రస్థాయి టెన్నిస్‌లో సత్తా చాటిన ఎంజీఎం విద్యార్థి

### జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలకు అర్హత

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13, జయ జయహే**

శ్రీకాళహస్తి రాష్ట్రస్థాయి టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన శ్రీకాళహస్తిలోని ఎంజీఎం జూనియర్ కళాశాల విద్యార్థి ఉమర్ అక్మల్‌ను ఎంజీఎం ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ శ్రీమతి గుడ్లూరు ఐశ్వర్యలక్ష్మి అభినందించారు.అండర్-19 విభాగంలో టెన్నిస్ పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన ఉమర్ అక్మల్, ఈ నెల 23న జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలకు అర్హత సాధించడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్యలక్ష్మి మాట్లాడుతూ, తమ విద్యాసంస్థల్లో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఉమర్ అక్మల్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఎస్. రత్నం, విద్యార్థి ఉమర్ అక్మల్, అతని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన డీఎస్పీ బి. పావనికి ఎమ్మార్పీఎస్ నాయకుల సత్కారం

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 13, జయ జయహే**

శ్రీకాళహస్తి నూతన డీఎస్పీగా నియమితులైన బి. పావనిని ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామివారి శేషవస్త్రాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇర్ల రాజా మాదిగ, ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి నియోజకవర్గ యువసేన అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ శ్రీకాళహస్తి రూరల్ మండల అధ్యక్షులు యువరాజు మాదిగతో పాటు నాయకులు యాసారుపు ప్రసాద్ మాదిగ, గంగలపూడి రమేష్ బాబు మాదిగ, బుడంగుంట సంతోష్ మాదిగ, నల్లిపాకు మునేంద్ర మాదిగ, రావినూతల మదన్ మాదిగ, గాదిపాకుల నాగరాజు మాదిగ, నపిర్ల బాలరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# వేదాంతపురంలో రూ.2.30 కోట్లతో సీసీ రోడ్లు ప్రారంభం

### 16 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**తిరుపతి, అక్టోబర్ 13, జయ జయహే**

తిరుపతి రూరల్ మండలంలోని వేదాంతపురం పంచాయతీలో సుమారు రూ.2.30 కోట్ల వ్యయంతో నిర్మించిన 16 సీసీ రోడ్లను ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు అర్చకులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామ ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని తెలిపారు. అనంతరం గ్రామస్థులను కలిసి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్నచిన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ కనెక్షన్ల జారీలో సత్వర సేవలే లక్ష్యం

### దరఖాస్తుల పరిశీలనకు సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్

### వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు 1912 ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్

### ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి

**విశాఖపట్నం, అక్టోబర్ 13, జయ జయహే**

విద్యుత్ కనెక్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే వినియోగదారులకు మరింత పారదర్శకంగా, వేగంగా, సులభంగా సేవలు అందించడమే లక్ష్యంగా ఏపీఈపీడీసీఎల్ పలు సంస్కరణలను అమలు చేస్తోందని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏకరూపత, పారదర్శకత పెంపొందించేందుకు విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయంలో సెంట్రలైజ్డ్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) ఏర్పాటు చేసినట్లు సీఎండీ తెలిపారు.



**వ్యవసాయ కనెక్షన్లకు 1912 ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్**

రైతులు మీ-సేవా కేంద్రాలు, స్వర్ణ గ్రామ/వార్డు కార్యాలయాలకు వెళ్లకుండా, కేవలం టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేసి వ్యవసాయ, ఆక్వా విద్యుత్ కనెక్షన్లకు నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకొనే విధానాన్ని ఇప్పటికే అమలు చేస్తున్నామని సీఎండీ తెలిపారు. ఈ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళీకరించి, పారదర్శకత పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. 1912కు ఫోన్ చేసే సమయంలో రైతులు ఆధార్, రిజిస్టర్డ్ మొబైల్, పట్టాదారు పాస్‌బుక్, సర్వే నంబర్, వాల్టా సర్టిఫికెట్, వర్తించే సందర్భాల్లో కుల ధ్రువీకరణ పత్రం వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ అనుమతులు, నిబంధనలకు అనుగుణంగా కనెక్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం 1912 కాల్ సెంటర్ ద్వారా నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయానికి రైతుల నుంచి స్పందన లభిస్తోందని సీఎండీ తెలిపారు. 2024 జూలై 6 నుంచి సంస్థ పరిధిలోని 11 సర్కిళ్లలో ఇప్పటివరకు 33,899 వ్యవసాయ కనెక్షన్లు జారీ చేశామన్నారు.

**సీపీసీ ద్వారా 5,323 కనెక్షన్ల జారీ**

అక్టోబర్ 12, 2026 నాటికి సంస్థ పరిధిలోని వివిధ రకాల విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి మొత్తం 5,433 దరఖాస్తులు నమోదయ్యాయని, వాటిలో 5,323 దరఖాస్తులు ఆమోదం పొందగా, అవసరమైన పత్రాలు అసంపూర్తిగా ఉ ండటంతో 110 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని సీఎండీ వెల్లడించారు. తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు అవసరమైన పత్రాలతో తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు 15 రోజుల గడువు కల్పిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన పత్రాలను సమర్పించి విద్యుత్ కనెక్షన్ల మంజూరు ప్రక్రియను సులభతరం చేసుకోవాలని సూచించారు.



## దళితుల శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి

### తహశీల్దార్ కార్యాలయం ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

**తొట్టంబేడు, అక్టోబర్ 13, జయ జయహే**

తొట్టంబేడు మండలంలోని చియ్యవరం గ్రామ దళితుల శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ, దళితులు అనాదిగా వినియోగిస్తున్న శ్మశాన స్థలాన్ని మాజీ సర్పంచ్ కంచి సుబ్బయ్య ఆక్రమించుకున్నారని ఆరోపించారు. రీ-సర్వే పేరుతో రెవెన్యూ అధికారులు శ్మశాన భూమిని ఆయనకు కేటాయించారని విమర్శించారు. సర్వే నంబర్లు 127, 128లోని భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి, వాస్తవాలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. అలాగే మండలంలో జరుగుతున్న అక్రమ ఇసుక, మట్టి వ్యాపారాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహశీల్దార్ భారతి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు గంధం మణి, పెనగడం గురవయ్య, చియ్యవరం గ్రామ దళితులు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్‌గా బత్తినలక్ష్మి కే మరో ఛాన్స్ ?

### బత్తిన ఆధ్వర్యంలో అభివృద్ధి కి బాటలు

**జంగారెడ్డిగూడెం, జయ జయహే**

జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ చైర్ పర్సన్ గామరో సారి మాజీ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి కి దక్కే అవకాశం ఎక్కువ గా వుందని వైసీపీ వర్గాలు, ఆమె అభిమానులు భావిస్తున్నారు. గత పాలకవర్గం లో చివరి రెండేళ్లు వేరే పార్టీ అధికారం లోకి వచ్చినా వైఎస్ ఆర్ సిపి ఆధ్వర్యంలో బత్తినలక్ష్మి పాలక వర్గంలో పట్టణం లో మౌళి క సదుపాయాలకల్పన కు మొదట ప్రాధాన్యత ఇవ్వడం గొప్ప అంశం. పట్టణం లో ఎన్నో ఏళ్ళు గా గోతులు మయంగా ఉన్న అన్ని ప్రధాన మార్గాలు సి సి, బిటి రహదార్లు గా అభివృద్ధి అయ్యాయని గుర్తు చేసుకుంటున్నారు. అలాగే అనేక డ్రెయిన్లు నిర్మాణం వీధి లైట్లు ఏర్పాటు జరిగింది. ముఖ్యంగా తాగు నీటి సౌకర్యాలు మెరుగు పడ్డాయి. ఎర్ర కాల్వ నుంచి రూ 110కోట్ల అంచనా తో ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిధులు తో నాలుగు భారీ వాటర్ ట్యాంక్ లు పైపు లైన్ లనిర్మాణం మొదలు అయ్యింది. అదేవిధంగా టౌన్ లో మాస్టర్ అమలు కు బత్తిన లక్ష్మి చైర్మన్ గా ఉన్న టైమ్ లోనే కౌన్సిల్ ఆమోదం పొందిన దని గుర్తు చేస్తున్నారు. మున్సిపాలిటీగ్రేడ్ వన్ కావటం వెనుకటౌన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటం కారణ మని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ బిసి మహిళా అభ్యర్థికి రిజర్వ్ అయిన పరిస్థితి లో వైసీపీ అధిష్టానం బత్తిన లక్ష్మి కే మరో ఛాన్స్ ఇచ్చే వాతావరణం కని పిస్తుందని విశ్వసనీయ వర్గాల భోగట్టా. గత మున్సిపల్ ఎన్నికలలో కౌన్సిలర్ గా ఎన్నిక కాగా అనూహ్యం గా చైర్ పర్సన్ స్థానం బత్తిన లక్ష్మి ని వరించింది. ఈ నేపథ్యంలో తన ఐదు సంవత్సరాల పదవీ కాలంలో జంగారెడ్డిగూడెం పట్టణాభి వృద్ధికి ఆమెపాలకవకర్గం అవిరళ కృషి చేశారని పలువురు కొనియాడారు. మరో ఛాన్స్ ఇస్తే జంగారెడ్డిగూడెం టౌన్ ప్రస్తుతం గ్రేడ్ వన్ స్థాయి కి చేరి నందున పలు జాతీయ అంతర్జాతీయ స్థాయి నిధులు మంజూరు అయిన నేపథ్యంలో దీని వెనుక బత్తిన టైమ్ లోని పాలకవర్గం కృషి ని గుర్తు చేసుకుని డైరెక్ట్ ఎలక్షన్స్ కనుక బత్తిన లక్ష్మిని వైసీపీ చైర్మన్ అభ్యర్థి నిగా ఎంపి చేయాలని అలాగే పట్టణ ప్రజలు ఆమె కు పట్టం కట్టాలని అభిమానులు కోరుతున్నారు.




## సోమసుందర రావు కృషి అభినందనీయం

### గౌరవ అధ్యక్షులు బలివాడ.మల్లేశ్వరరావు

**శ్రీకాకుళం. (జయ జయహే)**

ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకల సందర్భంగా, స్థానిక ఎన్జీవో హోంలో సంఘ పతాకాన్ని, సంఘ గౌరవ అధ్యక్షులు బలివాడ.మల్లేశ్వరరావు ఆవిష్కరణ చేసి సభలో ప్రసంగిస్తూ, ఈరోజు ఈ కార్యక్రమం రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ద్వారా జరుగుతుందని, 1984లో ఈ సంఘం స్థాపించడం జరిగిందని, నేటికీ 42సంవత్సరములు పూర్తి చేసుకొని 43వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం జరుపుకుంటున్నామని, ఇది మంచి పరిణామమని, ఈ సంఘాల వల్ల పెన్షనర్స్ జీవనశైలి సక్రమంగా నడుస్తుందని అన్నారు. ఒకప్పుడు పదవి విరమణ చేసిన వారికి పెన్షన్ ఎప్పుడు వస్తుందో రాదో తెలియని పరిస్థితి నుండి, నేడు రిటైర్ అయిన నెల రోజులు లోనే పెన్షన్ అందుకోవడం జరుగుతుందని అది, ఈ సంఘం వల్ల సాధించిన ఘనతేనని అన్నారు. మినిమం పెన్షన్ రూ.7500 ఇవ్వాలని ఉ త్తర్వులు ఇచ్చి మూడు సంవత్సరములు అయినప్పటికీ నేటికీ 1000, లేక 2000 పెన్షన్ మాత్రమే అందుతుందని, ఇది చాలా దురదృష్టకరమన్నారు. సంఘము ద్వారా ప్రతినెల రెండో సోమవారం సమావేశాలు ఏర్పాటు చేసి పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సంఘ అధ్యక్షులు కే. సోమసుందర రావు కృషి, మీ అందరి సహాయ సహకారాలు వల్ల సంఘం బాగా నడుస్తుందని ఆయన అభినందించారు. సంఘ అధ్యక్షులు కే సోమ సుందర రావు మాట్లాడుతూ నిన్నటి సోమవారం సమావేశం వాయిదా పడినప్పటికీ ఈరోజు మీరంతా వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు ముందుగా మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని అన్నారు. డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవం బాగా జరిపించుకుందామని, అలాగే పెన్షనర్స్ సమస్యలు ఏమున్నా మాకు అందజేసినట్లయితే వాటిని సత్వర పరిష్కారానికి కృషి చేయగలమని తెలియజేశారు.



## జీవీఎంసీ ఎన్నికలకు వైసీపీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

### కూటమి బెదిరింపులకు భయపడొద్దు

### సమష్టిగా పనిచేయాలి

### వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కె.కె. రాజు పిలుపు

**విశాఖపట్నం, అక్టోబర్ 13, జయ జయహే**

స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందస్తుగా సిద్ధం కావాలని పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు పిలుపునిచ్చారు. మంగళవారం సీతమ్మధారలోని పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడైనా వెలువడే అవకాశం ఉన్నందున నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత ప్రచారానికి కేవలం 18 నుంచి 20 రోజుల సమయం మాత్రమే ఉండే అవకాశం ఉందని, అందువల్ల ఇప్పటి నుంచే ఎన్నికల సన్నద్ధతపై దృష్టి సారించాలని అన్నారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రజల్లోకి వెళ్లి ఎన్నికల కార్యక్రమాలను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం నుంచి ఎదురయ్యే బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని, అన్ని స్థానాల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. పార్టీ శ్రేణుల మధ్య చిన్నచిన్న విభేదాలు, పొరపాట్లు తలెత్తినా పరస్పర అవగాహనతో పరిష్కరించుకోవాలని సూచించారు. అంతర్గత సమస్యలను బహిరంగ చర్చలకు తీసుకెళ్లకుండా పార్టీ ఐక్యతను కాపాడాలని స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నిర్దేశించిన విధానాలు, ఆదేశాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని కె.కె. రాజు కోరారు. ఎన్నికల్లో పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు బాణాల శ్రీనివాసరావు, కటుమూరి సతీష్, అల్లు శంకరరావు, సాడి పద్మారెడ్డి, కె. అనిల్ కుమార్ రాజు, బర్కత్ అలీ, సేనాపతి అప్పారావు, గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, దల్లి రామకృష్ణారెడ్డి, బొడ్డేటి కిరణ్, కె. సుకుమార్, పైడి శ్రీను, ఐ. రవికుమార్, బొలిరెడ్డి గోవింద్, జక్కపూడి సత్యనారాయణ, కడితి చిరంజీవి, ముమ్మల సంతోష్, హరికృష్ణ, సారిపిల్లి సంతోష్, బోగవల్లి గోవింద్, బి. రామలక్ష్మి, కె. సుశీల, తాటిపూడి రత్నం, బంగారి సురేష్, కనకరాజు, రూప, మౌళికరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ గ్రంథాలయంగా ఎన్టీఆర్ పార్కు

### పార్కును సందర్శించిన జీవీఎంసీ రెవెన్యూ అధికారి ఎన్. నర్సింగరావు

**అగనంపూడి, అక్టోబర్ 13, జయ జయహే**

జాతీయ రహదారి పక్కన ఉన్న అగనంపూడి ఎన్టీఆర్ పార్కును డిజిటల్ గ్రంథాలయంగా అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జీవీఎంసీ అగనంపూడి జోన్ రెవెన్యూ అధికారి ఎన్. నర్సింగరావు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణతో కలిసి పార్కును సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ.. 2003లో అప్పటి పరవాడ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కృషితో సెంట్రల్ ప్లానింగ్ నిధులు రూ.2.50 లక్షలతో గ్రంథాలయ అవసరాల కోసం ఎన్టీఆర్ పార్కును నిర్మించినట్లు తెలిపారు. అయితే అప్పటి నుంచి నేటి వరకు ఈ పార్కు నిరుపయోగంగా ఉండిపోవడం విచారకరమన్నారు. అత్యంత పవిత్రమైన శ్రీ ఉమామహేశ్వర ఆలయం వెనుక భాగంలో ఉన్న ఈ పార్కులో అసాంఘిక కార్యకలాపాలు, మద్యం సేవించడం, అపరిశుభ్రత వంటి సమస్యలతో ఆలయానికి వచ్చే భక్తులు, సమీప నివాస కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పార్కును డిజిటల్ గ్రంథాలయంగా మార్చి ప్రజలకు, విద్యార్థులకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ వినతిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి, ఎన్టీఆర్ పార్కును డిజిటల్ గ్రంథాలయంగా వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని జీవీఎంసీ అగనంపూడి జోనల్ కమిషనర్‌కు సూచించినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పార్కును సందర్శించిన రెవెన్యూ అధికారి నర్సింగరావు మాట్లాడుతూ, పార్కు నిర్వహణకు సంబంధించి ఎవరైనా అధికారికంగా నియమితులై ఉంటే, అందుకు సంబంధించిన పత్రాలను జోనల్ కమిషనర్‌కు సమర్పించాలని సూచించారు. అవసరమైన వివరాలు అందిన అనంతరం ఎన్టీఆర్ పార్కు ఆధునికీకరణకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ లయన్స్ క్లబ్ పర్సన్ ఇన్‌చార్జి మిత్తపాటి జగదీష్ పాల్గొన్నారు.



## దువ్వపాలెంలో దుర్గాదేవి నవరాత్రి వేడుకలు

### - అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

### - అన్నదానం ప్రారంభించిన గండి వంశీదీప్

**పెందుర్తి, అక్టోబర్ 13, జయ జయహే**

విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం వాలిమెరక పంచాయతీ పరిధిలోని దువ్వపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అన్నపూర్ణాదేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారిని తెలుగుదేశం పార్టీ నాయకుడు గండి వంశీదీప్ దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. పెందుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కునుగంటి కనకరాజు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవారికి వివిధ అలంకరణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుండటంతో గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి నారాయణరావు, అవుగడ్డ అప్పలనాయుడు, కోరుబిల్లి సుందర్‌రావు, కిరణ్‌రాజు, రాజయ్యపేట పాత్రుడు, చీర అప్పలరాజు తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జోలాపుట్టులో అయ్యప్ప పీఠం ప్రారంభోత్సవం

### 53 మంది స్వాముల సమక్షంలో పడిపూజ

### జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులకు ఘన సన్మానం

**ముంచంగిపుట్టు, జయ జయహే**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టులో నూతనంగా నిర్మించిన అయ్యప్ప పీఠం భవనం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో నిర్మించిన ఈ భవనాన్ని మంత్రోచ్చారణల నడుమ ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప దీక్ష చేపట్టిన 53 మంది స్వాముల సమక్షంలో ప్రత్యేక తాంత్రిక, వైదిక సంప్రదాయాల ప్రకారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పీఠం ప్రధాన గురుస్వాములు మణి పంతులు, సంమంగి సూరిబాబు, పొడుగు గుప్తేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరగగా, ప్రత్యేక తాంత్రిక పూజను చోడుపల్లి రాంబాబు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు జోలాపుట్టు, ముంచంగిపుట్టు, పెదబయలు, పాడేరు, ఒనకఢిల్లీ, మాచ్‌ఖండ్ తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప దీక్షాస్వాములు, భవానీ మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జోలాపుట్టులో భక్తిభావం వెల్లివిరియగా, ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నూతన అయ్యప్ప పీఠం భవన నిర్మాణానికి చొరవ చూపిన జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులను ఈ సందర్భంగా పీఠం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోలాపుట్టు మాజీ సర్పంచ్ నీలకంఠం, వైసీపీ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, సీనియర్ నాయకులు ఏ. జగబంధు, ఎండీ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ విగ్రహం నిర్మాణానికి విరాళం

**దేవరాపల్లి, అక్టోబర్ 13, జయ జయహే :**



మండల కేంద్రం దేవరాపల్లిలో నాలుగు రోడ్ల కూడలిలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ నిర్మాణానికి కాశీపురం మాజీ ఉప సర్పంచ్ ఆదిరెడ్డి సింహాచలం నాయుడు మాస్టారు తన వంతు విరాళంగా రూ. పదివేల రూపాయలు చెక్కును మంగళవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నాయుడు మాస్టర్ మాట్లాడుతూ.. ఆలయాల నిర్మాణానికి విరాళం అందించడం చాలా ఆనందంగా ఉందని, మా స్వగ్రామంలో కూడా ఏదైనా దైవ మందిర నిర్మాణానికి తోడ్పాటును అందిస్తానని, తన వంతుగా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, వెచ్చా రమేష్, గవిరెడ్డి దేముడునాయుడు(సింహ), వాలేటి నాగరాజు, దివి శంకరరావు, కాకినాడ సిద్దు, చిటిమిరెడ్డి వెంకటరావు, మతల రాజునాయుడు, బోరాడ వాసు, ఆదిరెడ్డి శంకరరావు, పూడి సన్యాసినాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయమైన పరిష్కారం కోసం నిరసన

**దేవరాపల్లి, అక్టోబర్ 13, జయ జయహే**

న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు పరిష్కారం కోరుతూ మండలంలోని 27 పంచాయితీల రేషన డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చిటికిరెడ్డి స్వామినాయుడు ఆధ్వర్యంలో డీలర్లంతా సమావేశమై తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తహశీల్దార్ పి.లక్ష్మీదేవికి వినతిపత్రం అందజేశారు. అనంతరం డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు స్వామినాయుడు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం ప్రవేశపెట్టిన బియ్యం బస్తాల పై క్యూఆర్ స్కాన్ ను దివ్యాంగులను, వృద్ధులను దృష్టిలో పెట్టుకొని నిలుపుదల చేయాలని, గత ప్రభుత్వం ఎండియు వ్యవస్థను ప్రవేశపెట్టి సచివాలయం ఒక యూనిట్ గా తీసుకొని వాహనాలకు అనుగుణంగా రేషన్ కార్డులను ఒకే రేషన్ షాపులో కాకుండా అశాస్త్రయంగా మ్యాపింగ్ చేసి ఉన్నారని, రేషన్ షాప్ పరిధిలో డోర్ నెంబర్ల ప్రకారం ఆయా షాపులతో మ్యాపింగ్ చేయాలన్నారు. రేషన్ కార్డులను ఆ ఏరియాలో ఉన్న రేషన్ షాపులకు సమానంగా కేటాయించేలా రేషనలైజేషన్ చేయాలన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారము వృద్ధులకు, దివ్యాంగులకు, బెడ్ రిడన్ గా ఉన్న వారికి నేరుగా డోర్ డెలివరీ చేయడం జరుగుతుంది. ఈ కష్టాన్ని గుర్తించి ప్రతి రేషన డీలర్ కు సేవ రుసుము కింద రూ.5000 రూపాయలు అందించాలన్నారు. అలాగే డీలర్లకు ఇస్తున్న కమిషన్ కింటాకు రూ.200 రూపాయలు పెంచాలని కమిషన్ తో పాటు షాపు నిర్వాహన ఖర్చులు కింద గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారికి రూ.5000 రూపాయలు పట్టణ ప్రాంతాల్లో ఉన్నవారికి రూ.7500 గౌరవ భృతి ఇప్పించాలన్నారు. ఇలా ఎన్నో సమస్యలతో డీలర్లు ప్రభుత్వ ఒత్తిడులకు గురవుతున్నారని, మా నాయిపరమైన సమస్యలను పరిష్కరించేంతవరకు ఈ శాంతియుత ఉద్యమం తప్పదని స్వామినాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వెచ్చ రాజేష్, వెచ్చ రమేష్, పసుమతి విశ్వేశ్వరరావు, గాలి సూర్యలక్ష్మి, సతీష్, సూర్యనారాయణ, మిడతాడ శ్రీను, లక్ష్మి, శివపార్వతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## కాశీపట్నం ఎస్సీ వీధిలో పరిశుద్ధ శూన్యం

### కాశీపట్నం ఎస్సీ వీధి లో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర ఎక్కడ,

**అనంతగిరి: అక్టోబర్ 13. జయ జయహే.**

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతగిరి మండలం కాశీపట్నం ఎస్సీ వీధి లో డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని డిమాండ్ చేశారు, ఎడాది నుండి ఎస్సీ వీధి డ్రైనేజీలో ఉన్న చెత్త చెద్దారం పెరిగిపోవడంతో వీధులలో దుర్వాసన వస్తుందని అన్నారు, డ్రైనేజీలో నిలువ ఉన్న కుళ్ళి నీళ్ల నిలువ పెరికిపోయి దోమల రోగాల బారిన పడుతున్నారని ఎస్సీ వీధి గ్రామ ప్రజలు వాపోయారు, ఎస్సీ వీధి డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కాకర సింగులు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ నీటి గుంటలో దోమలు విపరీతంగా పెరిగిపోయి ఉండడంతో



ఎస్సీ వీధి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా గ్రామపంచాయతీ సంబంధిత అధికారులు ఎస్సీ వీధిలో పర్యటించి డ్రైనేజీలో పెరిగిపోయిన చెత్తచెదారం తొలగించి డ్రైనేజీలో నీళ్లు నిలువ లేకుండా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు, లేనియెడల గ్రామ సచివాలయం వద్ద ఎస్సీ వీధి ప్రజాలతో ఆందోళన నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి గేదెల అంగయ్య, అధ్యక్షులు రాలపూడి ఎర్రి బాబు సిపిఎం పార్టీ కాశీపట్నం పంచాయతీ జోన్ బాధ్యులుగా రెడీపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు,

## దొంగతనాలు నివారణకు అరకు సర్కిల్ సీఐ ఏ.కోటేశ్వరరావు సూచనలు

**అరకులోయ: అక్టోబర్ 13. జయ జయహే.**



దసరా సెలవులకు మీ సొంత గ్రామంలో వెళ్లే ప్రజలు తగు జాగ్రత్తలు పాటించవలెను పండగలకు శుభకార్యాలకు క్యాంపులకు వెళ్లేవారు తమ ఇంటిలో ఉన్న విలువైన వస్తువులు బంగారు ఆభరణాలు మీ ఇంటిలో ఉంచకూడదు మీ వెంట తీసుకువెళ్లడం గాని బ్యాగు లాకర్లో భద్రపరచడం గాని చేయాలి మీరు క్యాంపులకు పండగలకు వెళ్ళేటప్పుడు మీ సమీప పోలీసు వారికి తెలియపరచవలెను మీరు బస్సులో గానీ ఆటోలో గానీ ప్రయాణం చేసినప్పుడు సహా ప్రయాణకులుగా నటించి మీ బ్యాగులో ఉన్న విలువైన వస్తువులు దొంగతనం చేయుటకు అవకాశం ఉంటుంది కావున తగు జాగ్రత్తలు పాటించవలెను గుర్తుతెలియని వ్యక్తులు మీ ఇంటికి వచ్చి విలువైన బంగారు ఆభరణాలు మెరుగు పెడతామని చెప్తే మీరు నమ్మవద్దు. మీరు బయటకు వెళ్ళేటప్పుడు మీ మెడలో విలువైన బంగారు ఆభరణాలు ధరించి ఉన్నప్పుడు తగు జాగ్రత్తలు వహించవలెను బంగారు ఆభరణాలు తెంపుకొని పోవు గొలుసు దొంగలు ఉంటారు.మీ వీధిలో మీ ఏరియాలో ఎవరైనా అనుమనాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపించిన మీ సమీప పోలీస్ స్టేషన్లకు సమాచారం ఇవ్వవలెను అని సి ఐ తెలియజేశారు.



## పశువైద్యుల సమస్యల పరిష్కారానికి ఏపీవీఏ కృషి

### పాడేరు డివిజన్‌లో పశుసంవర్ధక శాఖ భవనాల మరమ్మతులు, నూతన నిర్మాణాలకు వినతి

### ఏపీవీఏ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఎల్. ప్రదీప్ కుమార్

**ముంచంగిపుట్టు, జయ జయహే:**

ఆంధ్రప్రదేశ్ వెటర్నరీ అసోసియేషన్ (ఏపీవీఏ) రాష్ట్రస్థాయి సమావేశంలో పశువైద్యుల సమస్యలను అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఎల్. ప్రదీప్ కుమార్ ప్రస్తావించారు. పశువైద్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.అనంతరం, నూతనంగా డైరెక్టర్ ఆఫ్ యానిమల్ హస్బెండ్రీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆర్. అమరేంద్రకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాడేరు డివిజన్ పరిధిలోని పశుసంవర్ధక శాఖ కార్యాలయ భవనాల మరమ్మతులు, అవసరమైన చోట నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని కోరుతూ డైరెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై డైరెక్టర్ సానుకూలంగా స్పందించారని డాక్టర్ ఎల్. ప్రదీప్ కుమార్ తెలిపారు. పశువైద్యుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, పశుసంవర్ధక శాఖ అభివృద్ధే లక్ష్యంగా ఏపీవీఏ నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.



## 37వ వార్డు టీడీపీ అభ్యర్థిత్వానికి బుచ్చ శ్రీను ప్రయత్నం

### పార్టీ ముఖ్య నాయకులను కలిసి బయోడేటా అందజేత

**విశాఖపట్నం, అక్టోబర్ 12, జయ జయహే**

రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో విశాఖ దక్షిణ నియోజకవర్గ పరిధిలోని పాత 35వ వార్డు, ప్రస్తుత 37వ వార్డు నుంచి తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బుచ్చ శ్రీను ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మేరకు పలువురు పార్టీ ముఖ్య నాయకులను కలిసి తన బయోడేటాను అందజేసి, పార్టీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. బుచ్చ శ్రీను విశాఖ దక్షిణ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఆయన తండ్రి బుచ్చ రాము రెడ్డి రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌గా, పాత 35వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో విశాఖ పార్లమెంట్ పరిధి ఎన్నికల అభ్యర్థుల పరిశీలకుడు ఎం.డి. షరీఫ్, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, విశాఖ ఎంపీ శ్రీ భరత్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చూడే వెంకట పట్టాభిరామ్, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ తదితర నాయకులను బుచ్చ శ్రీను కలిసి తన అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారు. పార్టీ కోసం తాను చేస్తున్న సేవలను, స్థానికంగా తనకు ఉన్న పరిచయాలను పరిగణనలోకి తీసుకుని రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో 37వ వార్డు నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని పార్టీ నాయకులకు విజ్ఞప్తి చేస్తూ బయోడేటాను అందజేశారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయంపై ఆశాభావం వ్యక్తం చేశారు.



## అంగరంగ వైభవంగా జోలాపుట్టులో అయ్యప్ప పీఠం ప్రారంభోత్సవం

### 53 మంది స్వాముల సమక్షంలో పడిపూజ

### జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులకు ఘన సన్మానం

**ముంచంగిపుట్టు, జయ జయహే**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టులో నూతనంగా నిర్మించిన అయ్యప్ప పీఠం భవనం ప్రారంభోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర చొరవతో నిర్మించిన ఈ భవనాన్ని మంత్రోచ్ఛారణల నడుమ ప్రారంభించారు. అనంతరం అయ్యప్ప దీక్ష చేపట్టిన 53 మంది స్వాముల సమక్షంలో ప్రత్యేక తాంత్రిక, వైదిక సంప్రదాయాల ప్రకారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప పీఠం ప్రధాన గురుస్వాములు మణి పంతులు, సంమంగి సూరిబాబు, పొడుగు గుప్తేశ్వరరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరగగా, ప్రత్యేక తాంత్రిక పూజను చోడుపల్లి రాంబాబు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు జోలాపుట్టు, ముంచంగిపుట్టు, పెదబయలు, పాడేరు, ఒనకఢిల్లీ, మాచ్‌ఖండ్ తదితర ప్రాంతాల నుంచి అయ్యప్ప దీక్షాస్వాములు, భవానీ మాలధారులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో జోలాపుట్టులో భక్తిభావం వెల్లివిరియగా, ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నూతన అయ్యప్ప పీఠం భవన నిర్మాణానికి చొరవ చూపిన జల్లిపల్లి సుభద్ర, మూర్తి దంపతులను ఈ సందర్భంగా పీఠం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జోలాపుట్టు మాజీ సర్పంచ్ నీలకంఠం, వైసీపీ మండల అధ్యక్షుడు పద్మారెడ్డి, సీనియర్ నాయకులు ఏ. జగబంధు, ఎండీ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన మహిళల పేరుతో బినామీ నిర్మాణం

### పెదలబుడు పంచాయతీలో అక్రమ కట్టడాల వెనుక హోటల్ వ్యాపారి హస్తం

### ఆప్ నేత సుజాత సల్మాన్ ఆగ్రహం..

**అరకులోయ: అక్టోబర్ 13. జయ జయహే.**




అరకులోయ మండలం పెదలబుడు పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లే రహదారి సమీపంలో, లాయర్ నివాస గృహం దగ్గర, బాప్టిస్ట్ చర్చి రహదారికి ఆనుకుని ఓ హోటల్ వ్యాపారి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ బినామీ నిర్మాణం చేపడుతున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గిరిజన మహిళలను అడ్డం పెట్టుకుని కోట్ల దందా**

గిరిజనేతరులు గిరిజన మహిళలను పెళ్లి చేసుకుని, వారి పేర్లతో అక్రమ నిర్మాణాలు చేస్తూ ప్రభుత్వ అనుమతి లేని కట్టడాలను దర్జాగా నిర్మిస్తున్నారని ఆమె ఆరోపించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు సైతం చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని మండిపడ్డారు.

గిరిజన మహిళలకు గిరిజనేతరులకు పెళ్లి వరకే పరిమితమని, వారి పిల్లలు గిరిజనులు కారని సుప్రీంకోర్టు స్పష్టం చేసినా, ఏజెన్సీలో మాత్రం ఈ ఆగడాలు యథేచ్ఛగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**పంచాయతీ అనుమతి లేకుండా డ్రైనేజీల ఆక్రమణ**

గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా డ్రైనేజీలను సైతం ఆక్రమించి, పంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండా గిరిజన మహిళలను అడ్డం పెట్టుకుని బినామీ నిర్మాణాలు సాగుతున్నాయని స్థానిక గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టాల గురించి పంచాయతీ, రెవెన్యూ అధికారులకు తెలియని పరిస్థితి నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**ప్రశ్నలెన్నో.. సమాధానం శూన్యం**

గ్రామ పంచాయతీ, రెవెన్యూ రికార్డులలో ఈ స్థిర, చరాస్తులు ఎవరి పేరు మీద నమోదై ఉన్నాయో బహిర్గతం చేయాలని, నకిలీ గిరిజనులను బయటపెట్టాలని ప్రజా సంఘాలు, స్థానిక గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.

గిరిజన మహిళల పేర్లతో కోట్లలో హోటల్, వాణిజ్య వ్యాపారాలు చేస్తూ ఆదాయపు పన్ను చెల్లించకుండా బినామీ పేర్లతో వేల కోట్లు గడిస్తున్నారని, అసలు గిరిజనులు ఎవరు? నకిలీ గిరిజనులు ఎవరో ప్రభుత్వ అధికారులు తేల్చాలని, లేకుంటే కోర్టులను ఆశ్రయించక తప్పదని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని సుజాత సల్మాన్ డిమాండ్ చేశారు.




## బాలికను చదివిద్దాం, బాలికను రక్షిద్దాం, బాలికకు సమాన హక్కులు కల్పిద్దాం

**అమరావతి,అక్టోబర్ 13 (జయ జయహే )**

బాలికను చదివిద్దాము, బాలికను రక్షిద్దాము,బాలికకు సమాన హక్కులు కల్పిద్దామని తహసీల్దార్ యం డ్యానియేలు అన్నారు.అమరావతిలోనిగుడ్ షెఫర్డ్ సంస్థ కాన్వెంట్ ఆవరణలో మంగళవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి మనీషా,భావన అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసిల్దార్ డానియల్ మాట్లాడుతూబాలికలందరికీ నాణ్యమైన విద్య అందించాలని, బాల్యవివాహాలను అరికట్టాలని,బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, బాలికలపై జరిగే వివక్ష హింసను నివారించాలని పిలుపునిచ్చారు.బాలికలు తమ హక్కుల గురించి తెలుసుకొని, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఫాదర్ అరుణ్ . మండల విద్యాశాఖ అధికారి ఎన్ ప్రసాద్ జిల్లా బాలల సంరక్షణ అధికారి శౌరి రాజు సంస్థ డైరెక్టర్ సిస్టర్ యాంటో,సిడిపిఓ వెంకటరమణప్రసంగించారు .ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది బాలికలు వేసిన నాటిక సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో సిస్టర్ డియానా, పావని,జనచైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, ఫాదర్ ప్రభాకర్,బాలల పార్లమెంటు మినిస్టర్స్, కిషోర్ బాలికలు తల్లిదండ్రులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సన్యాసమ్మ అమ్మవారిని దర్శించుకున్న భవానీ భక్తులు

**దేవరాపల్లి, అక్టోబర్ 13, జయ జయహే :**

మండల కేంద్రం దేవరాపల్లిలో దేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు నేపథ్యంలో విశేషంగా భవాని మాలాధారణ చేపట్టారు. మంగళవారం దేవరాపల్లి గ్రామ దేవత సన్యాసమ్మ అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం భవాని భక్తులంతా ఆలయం ముందు గురుస్వాములు మోరా అప్పలకొండ, బండారు అప్పలనాయుడు, వారాది దేముళ్ళు, దమ్ము అప్పారావు, బల్లంకి వెంకటరావు, నాగేశ్వరరావు స్వామిల ఆధ్వర్యంలో భవానీ భక్తులు భజనలు చేశారు. శరన్నవరాత్రుల్లో అమ్మవారి నిత్య పూజలతో ఆ గ్రామం అంతా ఆధ్యాత్మికతతో పరవశిస్తుంది. అలాగే వేచలం గ్రామంలో అచలేశ్వరస్వామి శివ పీఠంలో గురు స్వామి కె. వెంకటరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని చేపట్టారు.

For a pure tomorrow.. జయహే

# డిజిటల్ అరెస్టు.. రూ.1.31 కోట్ల దోపిడీ!

(హెచ్. ప్రతాప్)

**"పహల్గాం ఉగ్రదాడికి నిధులు సమకూర్చిన కేసులో మీ పేరు బయటపడింది. బాంబే హైకోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. మీకు జీవితఖైదు లేదా మరణశిక్ష కూడా పడవచ్చు!" ఆగస్టు 27న మధ్యాహ్నం మూడు గంటలకు వచ్చిన ఓ ఫోన్‌కాల్ కర్ణాటకకు చెందిన 62 ఏళ్ల రైతును తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఆ ఒక్క కాల్‌తో మొదలైన మానసిక వేధింపులు దాదాపు నెలన్నరపాటు కొనసాగాయి. చివరకు జీవితకాలం కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముతోపాటు అప్పుగా తీసుకున్న డబ్బునూ కలిపి రూ.1.31 కోట్లు సైబర్ నేరగాళ్ల చేతుల్లో పెట్టాల్సి వచ్చింది.**



దక్షిణ కన్నడ జిల్లాకు చెందిన ఆ రైతుకు తొలుత ముంబై పోలీసు అధికారినంటూ ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. పహల్గాం ఉగ్రదాడి నిందితులకు జరిగిన నగదు బదిలీలతో ఆయనకు సంబంధముందని బెదిరించాడు. కొద్దిసేపటికే మరో వ్యక్తి వాట్సాప్ వీడియోకాల్‌లో ముంబై ఉగ్రవాద నిరోధక దళం అధికారిగా పరిచయం చేసుకున్నాడు. విషయం అత్యంత రహస్యమని, గదిలో ఒంటరిగా కూర్చోవాలని, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకూడదని ఆదేశించాడు.




ప్రతి గంటకూ తాను సురక్షితంగా ఉన్నానంటూ ప్రత్యేక సంకేతంతో సందేశం పంపాలని సూచించాడు. ముంబైలో 48 గంటల్లో హాజరుకావాలని హెచ్చరించాడు. ఆగస్టు 29న పోలీసు దుస్తుల్లో కనిపించిన మరో వ్యక్తి బాంబే హైకోర్టు పేరుతో నకిలీ అరెస్టు, బ్యాంకు ఖాతాల స్తంభన ఉత్తర్వులను పంపించాడు. భయంతో వణికిపోయిన రైతుకు ఐపీఎస్ అధికారినంటూ మరో నేరగాడు రక్షణ కల్పిస్తానని నమ్మబలికాడు.

అసలు దోపిడీ అప్పుడే మొదలైంది. రైతుతోపాటు ఆయన తల్లి పేరున ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లను రద్దు చేయించారు. నగదు తనిఖీ పేరుతో రిజర్వు బ్యాంకు ఖాతాకు డబ్బు పంపాలని చెప్పారు. బ్యాంకు అధికారులు ప్రశ్నిస్తే బెంగళూరులో కుమార్తెకు ఇల్లు కొనుగోలు చేస్తున్నానని చెప్పాలని సూచించారు. తొలుత రూ.35 లక్షలను ఆర్టీజీఎస్ ద్వారా బదిలీ చేయించారు.

అంతటితో ఆగలేదు. పుత్తూరులోని బ్యాంకు లాకర్‌లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టించి రూ.22.50 లక్షల రుణం తీసుకునేలా చేశారు. ఆ సొమ్మునూ స్వాహా చేశారు. తరువాత వాణిజ్య భవనాన్ని స్వాధీనం చేసుకుంటామని బెదిరించి, దాన్ని తనఖా పెట్టించి మరో రూ.74 లక్షలు రుణంగా తీసుకునేలా చేశారు. ఆ మొత్తాన్ని కూడా వేర్వేరు ఖాతాలకు మళ్లించారు.

అక్టోబర్ 8న ఊహించని మలుపు ఎదురైంది. బెంగళూరులో నివసిస్తున్న కుమార్తె, డిజిటల్ అరెస్టు పేరుతో ఓ వృద్ధుడు రూ.2 కోట్లు పోగొట్టుకున్న వార్తను తండ్రికి వివరించి జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఆ మాటలతో రైతుకు తన పరిస్థితి గుర్తుకొచ్చింది. నెలన్నరగా తనను బెదిరిస్తున్నవారు నిజమైన పోలీసులు కాదని గ్రహించి కుమార్తెకు జరిగినదంతా వెల్లడించాడు.

బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. హైదరాబాద్, కోల్‌కతా, మైసూరు జిల్లా, మహారాష్ట్రలోని బ్యాంకు ఖాతాలకు నగదు చేరినట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. అక్కడి నుంచి ఇతర ఖాతాలకు మళ్లించిన సొమ్మును గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఖాతాదారుల వివరాల కోసం బ్యాంకులకు లేఖలు పంపారు. నిందితుల గుర్తింపు, నగదు జాడపై దర్యాప్తు కొనసాగుతోంది.

దాదాపు 45 రోజులపాటు నకిలీ అధికారుల భయంతో జీవించిన రైతును చివరకు కుమార్తె అప్రమత్తత మేల్కొలిపింది. అయితే అప్పటికే రూ.1.31 కోట్లు చేజారిపోయాయి. పోలీసుల పేరుతో వచ్చే బెదిరింపులను నమ్మి ఒంటరిగా భయపడితే సైబర్ నేరగాళ్లకు అదే అవకాశంగా మారుతుందని ఈ ఘటన హెచ్చరిస్తోంది.

# అనవసర మాత్రలే అనర్థాలకు బాట!

(సి.హెచ్. ప్రతాప్)

ప్రాణాలను కాపాడాల్సిన మందులే పనిచేయని పరిస్థితి ఎదురైతే మానవాళి భవిష్యత్తు ఏమిటి? సాధారణ ఇన్ఫెక్షన్‌కు కూడా చికిత్స కష్టమై, ప్రాణాపాయం ఏర్పడే రోజులు వస్తే వైద్యరంగం సాధించిన పురోగతికి అర్థమేముంటుంది? యాంటీబయాటిక్స్ విచక్షణారహిత వినియోగం కారణంగా ఇటువంటి ప్రమాదం క్రమంగా పెరుగుతోంది. చిన్నపాటి జ్వరం వచ్చినా వైద్యుల సలహా లేకుండా యాంటీబయాటిక్స్ వాడటం, గతంలో ఉపయోగించిన మందులనే తిరిగి తీసుకోవడం, అవసరానికి మించి వినియోగించడం ప్రజారోగ్యానికి తీవ్ర సవాలుగా మారుతోంది.

యాంటీబయాటిక్స్ అంటే బ్యాక్టీరియా వల్ల కలిగే ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనే మందులు. అయితే వాటిని అనవసరంగా, అతిగా వినియోగించినప్పుడు కొన్ని బ్యాక్టీరియాలు నిరోధకతను పెంపొందించుకుంటాయి. ఫలితంగా గతంలో సమర్థంగా పనిచేసిన మందులు వాటిపై ప్రభావం చూపలేకపోవచ్చు. దీనినే యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ అంటారు. ఇక్కడ గమనించాల్సిన విషయం మనిషి శరీరం మందులకు అలవాటుపడటం కాదు, వ్యాధికారక బ్యాక్టీరియా మందులను తట్టుకునే శక్తిని పెంపొందించుకోవడం.

ఈ సమస్య తీవ్రతను అంతర్జాతీయ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఐహెచ్ఎంఈ అంచనాల ప్రకారం 2021లో భారతదేశంలో బ్యాక్టీరియా ఔషధ నిరోధకత కారణంగా సుమారు 2.67 లక్షల మరణాలు సంభవించాయి. నిరోధక



ఇన్ఫెక్షన్లతో సంబంధం ఉన్న మరణాలు 9.87 లక్షలకు చేరాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 2023లో ప్రపంచవ్యాప్తంగా ప్రయోగశాలల్లో నిర్ధారించిన సాధారణ బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లలో దాదాపు ఆరింట ఒకటి యాంటీబయాటిక్స్‌కు నిరోధకత చూపింది.

భారత వైద్య పరిశోధన మండలి 2024 నివేదికలోనూ ఆందోళనకర పరిస్థితులు వెల్లడయ్యాయి. ఆసుపత్రుల్లో సేకరించిన మూత్ర ఇన్ఫెక్షన్ నమూనాల్లో ఈ.కోలి బ్యాక్టీరియాపై ఒక ముఖ్యమైన యాంటీబయాటిక్ ఔషధ ప్రభావశీలత 2017లో 73.7 శాతం ఉండగా, 2024 నాటికి 55.9 శాతానికి తగ్గింది. ఇది నిర్దిష్ట నమూనాలకు సంబంధించిన గణాంకమైనప్పటికీ మందుల నిరోధకత పెరుగుతున్న తీరును సూచిస్తోంది.

ముఖ్యంగా జలుబు, ఫ్లూ వంటి వైరస్ వ్యాధులకు యాంటీబయాటిక్స్ పనిచేయవన్న అవగాహన ప్రజల్లో పెరగాలి. ప్రతి జ్వరానికీ యాంటీబయాటిక్ అవసరం లేదు. వైద్యులు సూచించిన మందులను నిర్ణీత మోతాదులో, సూచించిన కాలంపాటు వాడాలి. చికిత్సలో మార్పులు అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలి. స్వయంగా మందులు కొనుగోలు చేయడం, ఇతరులకు సూచించడం మానుకోవాలి.

ఔషధ నిరోధకత ప్రభావం వ్యక్తిగత ఆరోగ్యానికే పరిమితం కాదు. శస్త్రచికిత్సలు, అవయవ మార్పిడి, క్యాన్సర్ చికిత్సల్లో ఇన్ఫెక్షన్ల నియంత్రణ క్లిష్టమవుతుంది. చికిత్సకాలం పెరిగి కుటుంబాలపై ఆర్థికభారం పడుతుంది. ది లాన్సెట్ 2024 అధ్యయనం ప్రకారం 2025 నుంచి 2050 మధ్య ప్రపంచవ్యాప్తంగా ఔషధ నిరోధకత కారణంగా 3.9 కోట్ల మరణాలు సంభవించవచ్చని అంచనా.

ఈ ముప్పును ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం 2025--29 కాలానికి జాతీయ కార్యాచరణ ప్రణాళిక రెండో దశను ప్రారంభించింది. ప్రజల్లో అవగాహన, ఆసుపత్రుల్లో ఇన్ఫెక్షన్ నియంత్రణ, వ్యాధి నిర్ధారణ సదుపాయాల విస్తరణ, పశు పోషణలో యాంటీబయాటిక్స్ బాధ్యతాయుత వినియోగం దీనిలో ముఖ్యమైన అంశాలు. వీటితోపాటు వైద్యుల సూచన లేకుండా మందుల విక్రయాలను నియంత్రించడం, వైద్యసిబ్బందికి నిరంతర శిక్షణ అందించడం అవసరం.

యాంటీబయాటిక్స్ ఆధునిక వైద్యశాస్త్రం అందించిన అమూల్యమైన ప్రాణరక్షక సాధనాలు. వాటి ప్రభావాన్ని కాపాడుకోవడం వైద్యుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యం. ఈ రోజు అవసరం లేకుండా వాడే మాత్ర, రేపటి చికిత్సను మరింత కష్టతరం చేయవచ్చు. మందుల వినియోగంలో విచక్షణే ప్రాణాలకు రక్షణ. యాంటీబయాటిక్స్‌ను కాపాడుకుంటేనే భావితరాల ఆరోగ్యాన్ని కాపాడుకోగలం!

# పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీలు నిర్వహించిన ఐజి గోపీనాథ్ జెట్టి

అనకాపల్లి జయ జయహే

వార్షిక తనిఖీల్లో భాగంగా విశాఖపట్నం రేంజ్ ఐజి గోపీనాథ్ జెట్టి ఐపీఎస్ మంగళవారం అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా తో కలిసి అనకాపల్లి సబ్ డివిజన్ కార్యాలయం మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల సందర్శించి వార్షిక తనిఖీలు నిర్వహించారు పోలీస్ కార్యాలయానికి విచ్చేసిన ఐ జి కి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సబ్ డివిజన్ డిఎస్పి పి వి వి నరసింహారావు సిఐ జి అశోక్ కుమార్ సాదరంగా స్వాగతం పలకడం జరిగింది అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించిన విజయ్ పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీసు రికార్డులు కేసుల దర్యాప్తు పురోగతి పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు కమాండ్ కంట్రోల్ రూమ్ ఈ సందర్భంగా ప్రారంభించడం జరిగింది . రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కోడలు సమస్యాత్మక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 40 సీసీటీవీ కెమెరాల నెట్వర్క్ అనుసంధానించే సీసీటీవీ కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఐజి, ఎస్పీ కలిసి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఐజి గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ నేరాల నియంత్రణ నేరస్థులు గుర్తింపు మరియు ట్రాఫిక్ నిర్వహణలో సీసీటీవీ




కెమెరాలు మూడో నేత్రంలా పనిచేస్తుందని వ్యాపార సముదాయాలు వీధులలో ప్రజల స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నలా చైతన్య పరచాలని అధికారులకు ఆయన ఆదేశించారు అలాగే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై ఉ న్నత స్థాయి సమీక్ష కూడా నిర్వహించడం జరిగింది . సబ్ డివిజన్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఐజి మాట్లాడుతూ ఎన్నికలు జరిగే సమస్యాత్మక ప్రాంతాల గుర్తింపు చేయాలని ప్రస్తుత క్షేత్రస్థాయి నివేదికల ఆధారంగా గ్రామాలు వార్డులను గుర్తించి సమగ్ర నివేదిక సమర్పించాలని ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో పటిష్టమైన పోలీసు పికెట్లు బందోబస్తు ఏర్పాటు చేయాలని శాంతి భద్రతలకు విగాథం కలిగించే వ్యక్తులపై తక్షణమే బైండోవర్ కేసుల నమోదు చేయాలని రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ శాఖల అధికారుల మండల డివిజన్ స్థాయిలో సమన్వయం బృందాలుగా ఏర్పడి సంయుక్త తనిఖీలు చేపట్టాలని ఎన్నికలు ప్రశాంత పారదర్శకత వాతంలో జరిగే లా పూర్తి సన్నతో ఉండాలని నేరాల అదుపునకు ఉద్దేశించిన ఆపరేషన్ త్రిశూలాను జిల్లా వ్యాప్తంగా పటిష్టం చేయాలని వెంటనే అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు అనంతరం పోలీస్ సిబ్బందితో దర్బార్ నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది . విధి నిర్వహణలోనిభ్యత క్రమశిక్షణ ఘనపరుస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్లు జి అశోక్ కుమార్ వెంకటనారాయణ ప్రేమ్ కుమార్ అప్పలరాజు కోటేశ్వరరావు కృష్ణ స్వామి నాయుడు ఎస్సై రవికుమార్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## కాశీపట్నం ఎస్సీ వీధిలో అధ్వానంగా పారిశుద్ధ్యం

అనంతగిరి: అక్టోబర్ 13. జయ జయహే.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతగిరి మండలం కాశీపట్నం ఎస్సీ వీధి లో డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని డిమాండ్ చేశారు, ఎడాది నుండి ఎస్సీ వీధి డ్రైనేజీలో ఉన్న చెత్త చెద్దారం పేరుకు పోవడంతో వీధులలో దుర్వాసన వస్తుందని అన్నారు, డ్రైనేజీలో నిల్వ ఉన్న కుళ్ళి నీళ్లు నిల్వ పేరుకు పోయి దోమల రోగాల బారిన పడుతున్నారని ఎస్సీ వీధి గ్రామ ప్రజలు వాపోయారు, ఎస్సీ వీధి డ్రైనేజీలు శుభ్రం చెయ్యాలని సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యవర్గ సభ్యులు కాకర సింగులు డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రైనేజీ నీటి గుంటలో దోమలు విపరీతంగా పేరుకు పోయి ఉండడంతో ఎస్సీ వీధి గ్రామస్తులు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా గ్రామపంచాయతీ సంబంధిత అధికారులు ఎస్సీ వీధిలో పర్యటించి డ్రైనేజీలో పేరుకు పోయిన చెత్తచెదారం తొలగించి డ్రైనేజీలో నీళ్లు నిల్వ లేకుండా బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు, లేనియెడల గ్రామ సచివాలయం వద్ద ఎస్సీ వీధి ప్రజాలతో ఆందోళన నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి గేదెల అంగయ్య, అధ్యక్షులు రాలపూడి ఎర్రి బాబు సిపిఎం పార్టీ కాశీపట్నం పంచాయతీ జోన్ బాధ్యులుగా రెడీపల్లి దేముడు తదితరులు పాల్గొన్నారు,



## ఆనందపురం జంక్షన్ విస్తరణ పనులకు భూమిపూజ

ఆనందపురం, అక్టోబర్ 13: (జయ జయహే)

ట్రాఫిక్ సమస్యలకు నెలవుగా మారిన ఆనందపురం జంక్షన్ అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని రూ.81 లక్షలతో జంక్షన్ విస్తరణ పనులు చేపట్టామని చెప్పారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభం కావడంతో ఆనందపురం జంక్షన్ పై ట్రాఫిక్ ఒత్తిడి బాగా పెరుగుతున్న నేపథ్యంలో జంక్షన్ విస్తరణ పనులు ప్రతిపాదించామని వెల్లడించారు. జంక్షన్ ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్దేశించిన గడువులోగా విస్తరణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరు, అధికారులకు చెప్పారు. కార్యక్రమంలో నేషనల్ హైవే అథారిటీ డిప్యూటీ మేనేజర్ గోపీకృష్ణ, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, తాట్రాజు అప్పారావు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, గాడు వెంకటప్పడు, బి.ఆర్.బి. నాయుడు, మీసాల సత్యనారాయణ, మహంతి శివాజీ, లొడగల వెంకట్రావు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, బలిరెడ్డి మల్లిఖార్జునరావు, బంకు రాజు, శ్రీను, బోయి రమాదేవి, గరే సదానంద, కాకర రమణ, మొల్లి లక్ష్మణరావు, మన్యాల సోంబాబు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, గరే గుర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.



## తొట్టంబేడులో రూ.21.70 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

తొట్టంబేడు, అక్టోబర్ 13, జయ జయహే

తొట్టంబేడు మండలం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి అన్నారు. మంగళవారం మండల అధ్యక్షుడు రావెళ్ల మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు రూ.21,70,528 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు.ఒక్కొక్క లబ్ధిదారుడికి రూ.24 వేల నుంచి రూ.2.50 లక్షల వరకు చెక్కులు అందజేశారు. బసవయ్యపాలెం, పెద్దకన్నలి, పూడి, కాసరం, చియ్యవరం, చేమూరు తదితర గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఈ సాయం పొందారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాలి మురళి నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, కొన్నలి రమేష్, ఉన్నం ప్రసాద్ నాయుడు, శంకర్ నాయుడు, కొర్రపాటి వాసునాయుడు, లెక్కల మురళి నాయుడు, బాలాజీ రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు చందు, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com